నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప అన్నమయ్య
ఆదివారం | 8 ఫిబ్రవరి 2026
పేజీలు 8




# శివరాత్రికి ముస్తాబవుతున్న హత్యరాల



-ఏర్పాట్లను పరిశీలించిన కడప జిల్లా కలెక్టర్

-భక్తుల భద్రతకు మెరుగైన ఏర్పాట్లు చేయాలని సూచన

రాజంపేట రూరల్, మేజర్ న్యూస్;మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాజంపేట నియోజకవర్గంలోని మహాశక్తివంతమైన హత్యరాల పుణ్యక్షేత్రం ముస్తాబవుతోంది. శనివారం ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆలయ పరిసరాలను పరిశీలించి, ఆలయచైర్మన్‌తో ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో హత్యరాల పుణ్యక్షేత్రంలో శ్రీ కామాక్షిరితేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు వస్తారని, స్వామివారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తునికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా భద్రతా ఏర్పాట్లను చేపడతామని, భక్తులకు క్యూలైన్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, బ్రహ్మోత్సవాలలో భాగంగా రాత్రి వేళల్లో కూడా భక్తులకు మెరుగైన భద్రత అందిస్తామని, ట్రాఫిక్‌తో పాటు అటు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించేందుకు పోలీస్‌శాఖ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన తెలియజేశారు.

**వేగంగా రోడ్డు పనులు,,,**



హత్యరాల మహా పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా రోడ్డు పనులను పూర్తి చేస్తున్నారు. గతంలో ఉన్న రోడ్లలో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న

మిగతా 2లో

# రేషన్ డీలర్ల "ఇష్టారాజ్యం"




## పట్టించుకోని అధికార యంత్రాంగం!

**ఖాజీపేట మేజర్ న్యూస్:** ఖాజీపేట మండలంలో రేషన్ పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మండల వ్యాప్తంగా 36 రేషన్ దుకాణాలు ఉన్నప్పటికీ, నిబంధనల ప్రకారం రేషన్ దుకాణాల బోర్డులు ఏర్పాటు చేసిన దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. కూటమి ప్రభుత్వం రేషన్ పంపిణీలో పారదర్శకత ఉండాలని స్పష్టమైన ఆదేశాలిచ్చినా, ఇక్కడ మాత్రం డీలర్ల ఇష్టారాజ్యం నడుస్తోంది.



**మూడు రోజుల ముచ్చటేనా?**

ప్రతినెలా 1 తేదీ నుండి 17వ తేదీ వరకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని, కేవలం రెండు మూడు రోజులు మాత్రమే ఇచ్చి డీలర్లు చేతులెత్తేస్తున్నారు. లబ్ధిదారులు నిలదీస్తే "స్టాక్ అయిపోయింది..మా దగ్గర ఇంతే ఉంది" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరీ ఘోరంగా ఉందని, కేవలం ఒకటి రెండు రోజులు పంపిణీ చేసి 'దుకాణం' కట్టేస్తున్నారని బాధితులు ఆవేదన

మిగతా 2లో

© 9581501213, 9581601213, 08562 244001
రామాస్ శ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
కోటిరెడ్డి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ఎదురుగా, నాగరాజుపేట, కడప
24/7 SERVICE
7th ANNIVERSARY
వైద్య విభాగాలు
* ఊపిరి తిత్తుల విభాగం
* ఎముకలు, కీళ్ళు, నరాల విభాగం
* జనరల్ జర్జరీ & సర్జికల్ గ్యాస్ట్రో
* చెవి, ముక్కు, గొంతు వ్యాధులు
* జనరల్ మెడిసిన్ విభాగం
* దంత వైద్య విభాగం
మా ప్రత్యేకతలు
* 24 గంటల ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్
* యాక్సిడెంట్ కేసులకు చికిత్స
* ఆధునిక ICU+ICCU
* అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు
అన్ని రకాల హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు
Managing Director
డా॥ సి.రామాంజుల రెడ్డి
Managing Director (పల్మనాలజి)
IDCCM (క్రిటికల్ కేర్)
(కిటికల్ కేర్ & ఊపిరితిత్తుల వైద్యనిపుణులు
Director
డా॥ జి.ఎన్. దీప్తి ప్రియాంక
BDS, MDS (Paedodontics)
దంత వైద్య నిపుణురాలు & చైల్డ్ డెంటిస్ట్

# శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం



ముఖ్యమంత్రిక ఆహ్వాన పత్రిక అందజేస్తున్న శ్రీశైలం ఆలయ చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు

2లో

## ఉర్దూ విద్యాభివృద్ధికి

# నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వం

### -నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు, మేజర్ న్యూస్:**తెలుగు విద్యతో పాటు ఉర్దూ విద్యను కూడా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నదని దీనిపై కూటమి ప్రభుత్వం వ్యత్యాసం చూపలేదని జాతీయ ప్రధాన కార్య దర్శి, పీలేరు శాసనసభ్యుడు నల్లారి కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం పీలేరు శివారులోని వక్ఫ్ బోర్డ్ కు చెందిన పీలేరు మండలం దొడిపలి గ్రామం సర్వేనెంబర్

మిగతా 2లో

సూర్య
www.suryaa.com


# పుల్లంపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



**పుల్లంపేట మేజర్ న్యూస్:**తిరుపతి జిల్లా పుల్లంపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం రైల్వే కోడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లాలో కలిసిన తర్వాత ఆయన పుల్లంపేటకు తొలిసారిగా విచ్చేసి సాధారణ తనిఖీలులో భాగంగా పుల్లంపేట స్టేషన్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించిన అనంతరం స్టేషన్ ప్రాంగణాన్ని పోలీస్ క్వార్టర్స్ భవనం కూడా పరిశీలించారు . అనంతరం పోలీసు సిబ్బందితో పరిచయ సమావేశం నిర్వహించి విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి చిన్న రెడ్డప్ప ఏఎస్ఐ పిచ్చయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ఎస్సారైటీ డిప్లొమా విద్యార్థులకు ఉద్యోగాలు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మండలంలోని లింగాపురం లో వున్న సాయి రాజేశ్వరి ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల డిప్లొమా విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి తెలిపారు. శనివారం కళాశాలలో డిప్లొమా ఫైనల్ ఇయర్ విద్యార్థులకు లీవన్ ప్రెసిషన్ ప్రైవేట్ లిమిటెడ్, టీవీఎస్ సుందరం ఫాస్ట్నేర్స్ లిమిటెడ్, టీవీఎస్ మోటర్ కంపెనీ లిమిటెడ్, టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఐల్ డిక్సన్, ప్రీమియర్ ఇంజనీర్స్ అనే సంస్థలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో డిప్లమో సిఎంఈ నందు 45, డిప్లమా ఈసీఐ నందు 43, డిప్లమో ఈఈఈ నందు 66, డిప్లమో మెకానికల్ నందు 10 మంది ఎంపికైనట్లు వివరించారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి 2.4 లక్షల వేతనం ఇవ్వబడుతుందని టి పి ఓ డాక్టర్ ముస్తఫా తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ చైర్మన్ బసిరెడ్డి వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర రెడ్డి, డిప్లమో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి చిన్న సురేష్ బాబు మరియు హెచ్. ఓ.డి లు, అధ్యాపకులు అభినందించారు.

# వ్యవసాయ యంత్రాల అద్దెకు 'ఉబెరైజేషన్' యాప్‌పై రైతులకు అవగాహన



**పుల్లంపేట మేజర్ న్యూస్:**పుల్లంపేట మండల వ్యవసాయ కార్యాలయంలో UBerization Of Farm MaChinery అప్లికేషన్‌పై రైతులు, యంత్రాల సరఫరాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఎస్. ప్రవీణ్ మాట్లాడుతూ, ఈ యాప్ ద్వారా రైతులు క్యాబ్ తరహాలో ట్రాక్టర్లు, డ్రోన్స్, హార్వెస్టర్లు, బెలర్స్ వంటి యంత్రాలను సులభంగా, తక్కువ ఖర్చుతో అద్దెకు పొందవచ్చని తెలిపారు. దీంతో సమయం, కూలీల ఖర్చు తగ్గుతుందని చెప్పారు. రైతులుô ఙమీ 2.0 యాప్‌ను ప్లే స్టోర్‌లో డౌన్‌లోడ్ చేసి మొబైల్ నెంబర్‌తో న్యూ ద్వారా లాగిన్ అయి యంత్రాలను బుక్ చేసుకోవచ్చని సూచించారు. రైతు సేవా కేంద్రాల్లోని వాూూ, ఎనూలు రైతులకు యాప్‌పై అవగాహన కల్పించాలని కోరారు. త్వరలో మరిన్ని యంత్రాలు కూడా యాప్‌లో అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు.

# రేషన్ డీలర్ల 'ఇష్టారాజ్యం'..

**(మొదటి పేజీ తరువాయి)**వ్యక్తం చేస్తున్నారు.

**నిలువు దోపిడీ.. తూకంలో మోసాలు! :** పంపిణీ చేసే కొద్దిపాటి బియ్యంలోనూ తూకంలో మోసాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ప్రతి కార్డుపై రెండు కిలోల వరకు బియ్యం తక్కువగా వస్తున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అక్రమ దందా! :** కొంతమంది డీలర్లు ఒక అడుగు ముందుకేసి లబ్ధిదారుల వద్ద నుండే రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ బహిరంగంగానే వ్యాపారం సాగిస్తున్నారు. ఈ అక్రమ దందా గురించి క్షేత్రస్థాయి అధికారులకు పూర్తి సమాచారం ఉన్నప్పటికీ,వారు 'మాకేమీ తెలియనట్లు' మౌనం వహించడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులే స్వయంగా ఈ మాఫియాకు సహకరిస్తున్నారా? లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి జోక్యం చేసుకోవడానికి జంకుతున్నారా? అని లబ్ధిదారులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. అధికారుల ఉదాసీనతను ఆసరాగా చేసుకుని, రేషన్ బియ్యం యథేచ్ఛగా నల్లబజారుకు తరలుతున్నా అధికారుల దాడులు శూన్యమని ప్రజలు వాపోతున్నారు.

**రాజకీయ అండతోనే ఆగడాలు..:**స్థానిక అధికార పార్టీ నాయకుల అండదండలు ఉండటంతో రేషన్ డీలర్ల ఆగడాలకు అడ్డులేకుండా పోయింది. "మమ్మల్ని తనిఖీ చేసే ధైర్యం ఎవరికి ఉంది?" అనే రీతిలో డీలర్లు వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే రేషన్ డీలర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి, ఖాజీపేటలో రేషన్ మాఫియా ఆగడాలను అరికట్టి, పేదలకు సక్రమంగా సరుకులు అందేలా చర్యలుతీసుకోవాలని మండలప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

**-ఆహ్వానం పలికిన ఆలయ చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు**



**కడప జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 8 నుండి 18 వ తారీకు వరకు జరుగు బ్రహ్మోత్సవాలకు ఆలయ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మొదటి ఆహ్వాన పత్రిక ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అందజేసి ఆహ్వానం పలకడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు కలగకుండా చక్కగా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు శివుడు అంటే చాలా ఇష్టము భక్తి అని తన చైర్ పక్కనున్న శివుని విగ్రహం చూపిస్తూ చెప్పడం జరిగిందని, అవకాశముంటే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు లేదా తదుపరి శ్రీశైలం కు కచ్చితంగా విచ్చేసి స్వామి అమ్మవారిని దర్శించుకుంటానని వారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఈవో శ్రీనివాసరావు, వేద పండితులు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఉర్దూ విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వం



**(మొదటి పేజీ తరువాయి)**20,22లో 14 ఎకరాల 82 సెంట్లు విస్తీర్ణం పైకి ,2 ఎకరాల 50 సెంట్లు లో ఒక కోటి 80 లక్షల రూపాయల ఉర్దూ పాఠశాలను శనివారం ఉదయం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు మండలం దినదినాభివృద్ధి చెందుతూ ఉన్నదని సుమారు 60 శాతం మైనారిటీలే ఉన్నారని వీరికి ఉర్దూ పాఠశాలతో పాటు జూనియర్ కళాశాలను కూడా అవసరమున్నదని పదవ తరగతి పాసైన విద్యార్థులు ఉన్నత విద్య కై రాయచోటికి పోతున్నారని వచ్చే సంవత్సరం లోపల ఇక్కడే ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గతంలో ఇక్కడ ఉర్దూ అకాడమీ అధికారి కూడా వచ్చి వెళ్లారని ఆయన కూడా జూనియర్ కళాశాల ఏర్పాటుకు హామీ ఇచ్చి వెళ్లారని. అయితే కార్యరూపం దాల్చలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఇక్కడ ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. అన్న కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పీలేరు నియోజకవర్గంలో పాటు పీలేరు పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశామని ఆ తర్వాత వచ్చిన పాలకవర్గాలు పీలేరుని పట్టించుకోలేదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మైనారిటీ నాయకులు షేక్ షఫీ సాహెబ్ , మల్లెల రెడ్డి భాష, అత్తర్ చాంద్ బాషా, పురం రామ్మూర్తి, గోళ్ళ కిషోర్ నాయుడు, అధికారులు శివ శంకర, తాసిల్దార్ శివకుమార్, విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారి ఖాదర్ ఇలాహి , టిడిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివరాత్రికి ముస్తాబవుతున్న హత్యరాల

**(మొదటి పేజీ తరువాయి)**దృశ్య రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు చొరవతో యుద్ధ ప్రాతిపదికన రోడ్లను పూర్తి చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు చర్యలు చేపట్టారు. అలాగే శివరాత్రి పర్వదినాన హత్యరాలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో అన్ని వసతులు కల్పించేందుకు ఆలయ నిర్వహకులు వేగంగా చర్యలు చేపట్టారు.

# శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రమణ్యస్వామి, నాగదేవత, పోతురాజు ఆలయ తృతీయ వార్షికోత్సవం చండీ హోమము



కలసపాడు మేజర్ న్యూస్ :మండల లో కలసపాడు గ్రామము లో వైభవంగా ప్రారంభమైన శ్రీ పెద్దమ్మ, పోలేరమ్మ, సత్యమ్మ,ఎల్లమ్మ, శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రమణ్యస్వామి, నాగదేవత, పోతురాజు ఆలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా చండీ హోమము కార్యక్రమం మము..శ్రీ గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము , మాతృకాపూజ, నవగ్రహ పూజ,అమ్మ వార్లకు శ్రీసూక్త, దుర్గా సూక్త,అభిషేకాలు,చండీ హోమము, రుద్రహోమము,శ్రీ సూక్త, దుర్గాసూక్త,పురుష సూక్త,నవగ్రహ,హోమములు, జయాదులు,పూర్ణాహుతి,బలిహరణ, తీర్థప్రసాదాలు మరియు అన్నదానము, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు....రేపు బోనాలు పండుగా సందర్భంగా చండీ హోమము కార్యక్రమం మము..శ్రీ గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము , మాతృకాపూజ, నవగ్రహ పూజ,అమ్మ వార్లకు శ్రీసూక్త, దుర్గా సూక్త,అభిషేకాలు,చండీ హోమము, రుద్రహోమము,శ్రీ సూక్త, దుర్గాసూక్త,పురుష సూక్త,నవగ్రహ,హోమములు, జయాదులు,పూర్ణాహుతి,బలిహరణ, తీర్థప్రసాదాలు మరియు అన్నదానము, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.... నేడు బోనాలు పండుగా ఉంటుందని పూజారి తెలిపారు

# పేదలకు వరం సీఎం సహాయనిధి



**కడప రూరల్ మేజర్ న్యూస్:** పేదలకు వరం సీఎం సహాయ నిధి అని కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం రూ, 53 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలకు అండగా నిలబడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అనారోగ్య కారణాలవల్ల వైద్యం చేయించుకున్న పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుండి సహాయం అందేలా చూస్తామని, ప్రజాసేవలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు.

# యువకుల మరణాలపై అనుమానాలు వ్యక్తం చేసిన తల్లిదండ్రులు...!



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్:** తెలుగంగ కాలంలో పడి మృతి చెందినట్లు భావిస్తున్న ఓబులేసు సతీష్ మృతిపై తమకు అనుమానాలు ఉన్నాయని శనివారం మృతుల తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తూ బ్రహ్మంగారిమఠం పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ని కలిసి మాట్లాడారు. ఈ మరణాల వెనుక ప్రేమ వ్యవహారం అయి ఉండొచ్చు అని వారు అనుమానం వ్యక్తం చేశారు సుమారు 30 మంది దళితులు ఫిర్యాదు చేసేందుకు స్టేషన్‌కి ఎస్సై యొద్ద మొరపెట్టుకున్నారునీ మరణాల వెనక అనుమానాలు ఉన్నాయని విచారించి తమకు న్యాయం చేయాలని భీమటం ఎస్ఐ నుకోరగా అన్ని కోణాల్లో విచారిస్తున్నామని మృతిని కుటుంబాల వారికి హామీ ఇవ్వడంతో అక్కడ నుంచి ఫిర్యాదుదారులందరూ వెనుతిరిగారు.

# కే.యస్.ఆర్.యంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన



**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్:** స్థానిక కె.ఎస్.ఆర్.ఎం. ఇంజనీరింగ్ కళాశాల మరియు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా–హైదరాబాద్ చాప్టర్ వారి సహకారంతో సియస్ఐ ఏఐ 100 అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు కార్యక్రమ కోఆర్డినేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్తలుగా సియస్ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ డాక్టర్ ఎ.వి. కృష్ణ ప్రసాద్ మరియు సియస్ఐ కన్వీనర్ ఇన్ఫోసిస్ ప్రిన్సిపల్ కన్సల్టెంట్ డాక్టర్ కళ్యాణ్ కుమార్ సర్వేపల్లి (డేటా అనలిటిక్స్) పాల్గొని, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ప్రస్తుత పరిశ్రమ పోకడలు, భవిష్యత్ అవకాశాలు, ఆధునిక టెక్నాలజీలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పిస్తూ దిశానిర్దేశం చేశారు. రిసోర్స్ పర్సన్లుగా పాల్గొన్న దాదా భాషా మరియు క్షితిజ్ శర్మ ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ మరియు డెవ్ఆప్స్ టెక్నాలజీలపై తమ ఆచరణాత్మక అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.అలాగే సియస్ఐ చాప్టర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సి.హెచ్. సంతోష్ కూడా కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించడంతో పాటు కార్యక్రమ నిర్వహణకు సహకరించారు. సీ.ఎస్.ఈ విభాగాధిపతి ఎ. రామ్ ప్రకాష్, సి యస్ ఐ కాలేజ్ కోఆర్డినేటర్ బి. శ్వేత, కె. శాలివాహన రెడ్డి సమన్వయకర్తలుగా వ్యవహరించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, బోధనా మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అటల్ ల్యాబ్‌ల వినియోగంతో అద్భుత ఫలితాలు

## -జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి





**చిట్వేలి, మేజర్ న్యూస్:** అటల్ ల్యాబ్ లను సక్రమంగా వినియోగించి నట్లయితే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చునని జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, అన్నారు. శనివారం,ఉదయం చిట్వేల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను ఆయన సందర్శించారు. ల్యాబ్‌లో నిర్వహిస్తున్న ప్రయోగాలను, రూపొందించిన ప్రాజెక్టులను ఆయన పరిశీలించారు. విద్యార్థులు సాధించిన నైపుణ్యాలను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో చక్కటి ప్రయోగాలు నిర్వహించే నైపుణ్యాభివృద్ధిని విద్యార్థులు పెంపొందించు కొన్నారని అన్నారు. ఫలితంగా వారు రాకేటరీ చాలెంజ్ ప్రయోగాలలో సౌత్ ఇండియా స్థాయిలో ఐదవ స్థానం సాధించారన్నారు. అలాగే స్కూల్ ఎన్నోవేటివ్ మారతాన్ ప్రయోగాలలో జాతీయస్థాయి విజేతలుగా నిలిచారన్నారు. సైన్స్ ఫెయిర్ నందు రాష్ట్ర స్థాయికి మూడు ప్రాజెక్టులు ఎంపిక కావడం కూడా జరిగిందన్నారు. వికసిత్ భారత్ బిల్డ్ తాన్ ప్రయోగాలలో రాష్ట్రస్థాయికి ఈ పాఠశాల నుండి విద్యార్థులు వెళ్లారన్నారు. విద్యార్థులలో వినూత్నమైన ఆలోచనలు పెంపొందించేటట్లు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, ల్యాబ్ ఇన్చార్జ్ శివ నారాయణ గౌడ్, మరియు ఉపాధ్యాయ సిబ్బందిని ఆయన అభినందించారు. అన్నమయ్య జిల్లాలోని అన్ని అటల్ టింకరింగ్ ల్యాబ్ లు సమర్థవంతంగా పనిచేసి విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించాలని ఆయన సూచించారు.అలాగే అప్ కాస్ట్ జిల్లా కోఆర్డినేటర్ రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఏర్పాటుచేసిన కిచెన్ గార్డెన్ ను సందర్శించి, ఆకుకూరలు, కాయగూరలు పెంపకం చాలా చక్కగా నిర్వహించడం పట్ల ఉపాధ్యాయుల యొక్క కృషిని అభినందించారు.అలాగే అకాడమిక్ పెర్ఫార్మన్స్ ని మానిటరింగ్ చేయడానికి రాయచోటి డైట్ కళాశాల నుంచి వచ్చిన సీనియర్ లెక్చరర్ కరణం యుగంధర్ పదవ తరగతి యాక్షన్ ప్లాన్ నందు విద్యార్థుల ప్రగతిని పరీక్షించడం జరిగింది.అలాగే పదవ తరగతికి బోధించే ఉపాధ్యాయులకు విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా విలువైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. రాబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులందరూ బాగా రాసి అందరూ అత్యుత్తమ మార్కులతో విజయం సాధించేలా పట్టుదలతో చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, అప్ కాస్ట్ జిల్లా కోఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి, అటల్ ఇంచార్జి ఉపాధ్యాయులు శివ నారాయణ గౌడ్, భాస్కర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, పి రాజశేఖర్, సోఫియా, కళావతి, సుహాసిని, సునీత కుమారి , తిరుమల విశ్వనాథం,రఫీ, చిన్నబాబు, నాగమణి మొదలగు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సింహరాయలు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్లలోని ఏపీటీఎఫ్ రీజియన్ కార్యాలయంలో సింహ రాయలు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా జరిగింది. అనంతరం ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శులు, మండల బాధ్యులు సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ పదవీ విరమణవృత్తినే దైవంగా భావించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్ది గత 33 సంవత్సరాలుగా విద్యా క్షేత్రంలో ఉపాధ్యాయ విధుల్ని అంకితభావంతో నిర్వర్తించి అందరి అభిమానాన్ని చూరగొన్న వ్యక్తి సింహారాయులు అని కొనియాడారు. అభిమానము పొందిన వ్యక్తి,కుటుంబము, బంధువుల పట్ల అభిమానములు పొందిన వ్యక్తిగా చెప్పారు. ఉపాధ్యాయులు రామకృష్ణా రెడ్డి, జాఫర్, కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయడము లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల బకాయిలు జాప్యం చేస్తుందని టెట్ రద్దు, సిపిఎస్ రద్దు చెయ్యాలని, ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చెయ్యాలని, పిఆర్సి, ఐఆర్ గురించి ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల జోజి, సీతారామిరెడ్డి,అన్వర్ భాష, క్రిష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, ఖాసిం, భూపాల్ రెడ్డి, సుబ్బయ్య, ఆది శేషారెడ్డి, మస్తాన్, శ్రీను వాసులరెడ్డి సుబ్బారెడ్డి,జానకి రెడ్డి వెంకటరామిరెడ్డి, బ్రాహ్మరెడ్డి, బాలయ్య శేషారెడ్డి,గురయ్య, ఓబులరెడ్డి, గురివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుష్పగిరిలో అద్భుత బలి - వామన కుడ్య శిల్పం

**-సంస్కృతిని చాటి చెప్పే సజీవ శిల్పకళ**

**-చరిత్రను ఆవిష్కరిస్తున్న చెన్నకేశవ ఆలయ గోడచిత్రం..**

**వల్లూరు మేజర్ న్యూస్:** మండలంలో అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణకాశీ, పంచనదీ క్షేత్రంగా పేరుగాంచిన పుష్పగిరి శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయగోడపై ఉన్న బలిచక్రవర్తి–వామన అవతారానికి సంబంధించిన కుడ్య శిల్పం అద్భుతమైన కళాఖండమని రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ శనివారం విలేకరుల ద్వారా తెలిపారు, ఈ కుడ్య శిల్పం బలి చక్రవర్తి దానం, వామన అవతార ఘట్టాన్ని అత్యంత ప్రాముఖ్యతతో ఆవిష్కరిస్తోందని ఆయన అన్నారు, శిల్పంలో మధ్యలో రాక్షసరాజు బలి చక్రవర్తి నిలుచుని ఉండగా, తన చేతిలో కమండలం పట్టుకొని, తన గురువు శుక్రాచార్యుడు హెచ్చరిస్తున్నా వినకుండా అడిగిన మూడు అడుగుల నేలను వామనుడికి దానం చేయడానికి సిద్ధమవుతున్న ఘట్టాన్ని శిల్పంగా చెక్కినట్లు వివరించారు, పురాతన సంప్రదాయం ప్రకారం దానాన్ని శాశ్వతం చేయడానికి నీటి ధార పోస్తారని ఈ శిల్పం స్పష్టంగా తెలియజేస్తోందన్నారు, బలి చక్రవర్తి మెడ నుంచి ఎదవరకు పొడువాటి హారం, తలపై కిరీటం, పెద్ద కళ్ళు, ముక్కు, చెవులు, లోలాకులు, ముంజేతి ముంగు రులు అందంగా చెక్కారని, నడుం నుంచి



మోకాళ్ల వరకు దుస్తులు, వాటి మధ్యలో మరియు ప్రక్కలలో అలంకారాలు అద్భుతంగా ఉన్నాయని చెప్పారు, బలి చక్రవర్తి ఎడమవైపు ఆయన ధర్మపత్ని వింధ్యావళి వయ్యారంగా నిలుచుని తన కుడి చేతితో బలి చక్రవర్తి కుడి చెయ్యిని పట్టుకున్నట్లు శిల్పీకరించారని తెలిపారు, సమపాదక స్థానంలో నిలుచుని తన ఎడమ చేతిని ఎడమ కాలుపై ఉంచుకున్నట్లు చిత్రీకరించారని, ఆచేతికి ముంజేతి ముంగురులు, నడుంనుంచి పిక్కల వరకు అందమైన వస్త్రాలు ఉన్నాయని చెప్పారు, ఆమె తలపై కిరీటం, మెడ నుంచి ఎదపై పొడువాటి హారం, పెద్ద కళ్ళు, ముక్కు, చెవులు, కంఠాభరణాలు అచ్చెరువు పొందేలా చెక్కినట్లు వివరించారు, బలి చక్రవర్తి కుడివైపు వామనుడు పొట్టిగా ఉన్న విష్ణుమూర్తి యొక్క ఐదవ అవతారంగా దర్శనమిస్తున్నాడని తెలిపారు, వామనుడు ఎడమ చేతిలో ఛత్రం పట్టుకొని, కుడి చేతిలో నీరు పట్టుకుం టున్నట్లుగా ఉండగా, వైష్ణవ స్థానంలో నిలుచున్న భంగిమలో చిత్రీకరించారని చెప్పారు, చిన్న గోచి, యజ్ఞోపవీతం, గుండు చేసిన తల వెనుక భాగంలో చిన్న శిఖ, పొడవైన ముక్కు, పెద్ద కళ్ళు, చెవులతో వామనుడి రూపాన్ని అత్యంత నైపుణ్యంతో చెక్కినట్లు తెలిపారు, ఈ కుడ్య శిల్పం కేవలం ఒక కళాఖండం మాత్రమే కాకుండా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పే సజీవ సాక్ష్యమన్నారు.

# మిట్స్ యూనివర్శిటీలో "సే నో టు డ్రగ్స్ - ఎస్ టు లైఫ్" 3కె రన్

▪ ముఖ్యఅతిథి హాజరైన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ▪ ఉత్సాహంగా పాల్గొన్న అధ్యాపకులు,విద్యార్థులు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల (మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వారు అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖ సహకారంతో సే నో టు డ్రగ్స్ – ఎస్ టు లైఫ్ అనే నినాదంతో శనివారం 3 కిలోమీటర్ల పరుగును ఏర్పాటు చేశారు. విద్యార్థులలో డ్రగ్స్ వాడకం వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబాలు మరియు సమాజంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని తెలిపారు.ఆరోగ్యకరమైన జీవితం కోసం మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని,క్రీడలు,వ్యాయామం మరియు సానుకూల ఆలోచనలతో జీవితాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి మార్కులు సాధించడం,క్రీడలు లేదా ఇతర రంగాల్లో నైపుణ్యం సంపాదించడం ముఖ్యమని, చెడు వ్యసనాలకులోను కాకూడదని ఆయన అన్నారు.గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల విద్యార్థులు సాధించే లక్ష్యాలపై ప్రభావం చూపుతాయని,వాటికి దూరంగా ఉండి విజయాలు సాధించాలన్నారు.గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు లోనైన విద్యార్థులు ఎవరైనా ఉంటే మాకు సమాచారం అందించాలని,అందించిన వారి సమాచారాన్ని గొప్యాంగా ఉంచుతామన్నారు.సమాచారం తమకు ఇవ్వడం వల్ల ఒక కుటుంబానికి మీరు మేలు చేసిన వారు అవుతారన్నారు.పోలీస్ శాఖ ఎల్లప్పుడూ యువతకు మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ 3కే రన్‌లో విద్యార్థులు, యువత,పోలీస్‌సిబ్బంది, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు వివిధ వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా తమ మద్దతును ఇవ్వడంచాలాఆనందంగాఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో అవగాహన పెంపొందించి వారిని సరైన మార్గంలో నడిపించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పేర్కొన్నారు.విద్యార్థులు మిట్స్ ఏం.ఎస్.ఆర్ క్లబ్ వాలు డ్రగ్స్ పై స్కిట్ ను వేసి శ్రోతలను అలరించారు. తరువాత ఎస్పీ ధీరజ్ కునుబిల్లి జెండా ఊపి 3కే రన్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్,రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్,ప్రిన్సిపాల్ డాక్టర్ ఫై.రామనాథన్, అడ్వైజర్ (ఆర్అండ్‌డి)డాక్టర్ తులసిరామ్ నాయుడు అధ్యాపక సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ పెద్దమ్మతల్లి 27వ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాలు



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు ఐడిబొడ్డున వెలిసి నటువంటి గ్రామ దేవత శ్రీ పెద్దమ్మతల్లి 27వ వార్షికోత్సవం సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు చివరిరోజుపెద్దమ్మతల్లిగా సింహ వాహనం పై లోకాలను పాలించే జగన్మాత ఆదిపరాశక్తి మైదుకూరు ప్రజల పిలిచే పలికే బంగారు తల్లి భక్తులకు దర్శనం ఇచ్చింది. భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం మైదుకూరు నలుమూల ప్రజలు పాల్గొన్నారు తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి సేవలో కృపా పాత్రలు అయ్యారు. పెద్దమ్మ తల్లి అంటే 'అత్యున్నతమైన తల్లి' (తల్లుల తల్లి) అని అర్థం. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాలలోఈగ్రామదేవతఆరాధనఎక్కువగాఉంటుంది. గర్భాలయంలో, అమ్మవారు చతుర్భుజాలతో నాలుగు చేతులు), శంఖం, త్రిశూలం, ఖడ్గం, కుంకుమ భరిణి రించి, అత్యంత శక్తివంతంగా దర్శనమిస్తారు.

# చోరి కేసులో నిందితులు అరెస్ట్

– సిఐ టి.నరసింహులు



**వేంపల్లె మేజర్ న్యూస్:** చోరి కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు వేంపల్లె సీఐ టి.నరసింహులు వివరాలు వెల్లడించారు. స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ప్రాంతంలోని కొమ్మది వీధిలో నివాసముంటున్న వరికూటి రఘునాథ్ రెడ్డి ఇంట్లో తాళం పగలగొట్టి, ఆ ఇంట్లోని అల్మారాలో ఉన్న రూ.25 వేలు నగదు, 11 చీరలు దొంగతనం జరిగిందని ఫిర్యాదుపై పోలిసులు కేసు నమోదు చేశారు. వేంపల్లె సిఐ టి.నరసింహులు నేతృత్వంలో ఎస్సైలు తిరుపాల్ నాయక్, తాయర్ హుస్సేన్ లు ఇద్దరూ దొంగలను పట్టణ శివారులోని హనుమాన్ సర్కిల్ వద్ద అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి ఆ నగదు, చీరలను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు పోలిసులు వెల్లడించారు.

# తెదేపాలోకి అధికారికంగా చేరిన వీరనారాయణరెడ్డి కుటుంబం

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ :** ఎట్టకేలకు ఏడాదిగా వాయిదా పడుతూ వచ్చిన మండల అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి కుటుంబం పార్టీలో చేరిక వ్యవహారం కొలిక్కి వచ్చింది పార్టీ కార్యాలయంనుంచిఆదేశాలురావడంతో ఆ కుటుంబం శనివారం అధికారికంగా తెలుగుదేశం పార్టీలో చేరింది. ఏడాదికాలంగా వైకాపాకు దూరంగా ఉన్న వీరనారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీతో సన్నితంగా ఉంటూ వచ్చారు ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం ఆయన చేరికలు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో శనివారం ప్రొద్దుటూరులోని శాసనసభ్యులు సుధాకర్ యాదవ్



సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనతోపాటు సొసైటీ మాజీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి మల్లెపల్లి ఉపసర్పంచ్ కొండారెడ్డి వారి కుటుంబ సభ్యులు పార్టీలో చేరారు. శాసనసభ్యులు సుధాకర్ యాదవ్ వారికి తెదేపా కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బ్రహ్మంగారిమఠంలో తనకంటూ ఓ వర్గాన్నిబంధువర్గాన్ని కలిగివున్న వీర నారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడంతో పార్టీ బలం పెరుగుతుందని భావిస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో బ్రహ్మంగారి మఠం అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడంలో కాలువలు నిర్మించడం రోడ్లు వెడల్పు చేయటం వంటి పనులు చేయగలిగారు. ఈ చేరికల కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు సుబ్బారెడ్డి సొసైటీ అధ్యక్షుడు సాంబశివారెడ్డి శివ యాదవ్ నరసింహ గౌడ్ తో పాటు పలువురు తెదేపా నాయకులు అభిమానులు హాజరయ్యారు

# రహదారులపై ఆక్రమణలు...ట్రాఫిక్ సమస్యలు

▪ సమస్యల సుడిగుండంలో ప్రజలు ▪ పట్టించుకోని నగరపాలక సంస్థ అధికారులు

**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప నగరంలో రోజురోజుకు రోడ్లపై ఆక్రమణలు పెరిగిపోతున్న నగర పాలక సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రధాన రహదారిలో ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ మొదలు కొని వై జంక్షన్ అటు నుండి మొదలు కొని అప్సరా సర్కిల్ అక్కడనుండి కృష్ణ సర్కిల్, తదితర ప్రాంతాలలో ఇరువైపులా కొందరు వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా రోడ్డుపైనే శాశ్విత షెడ్లు దుకాణాలు ఏర్పాటు చేశారు. వినియోగదారులు వారి వాహనాలను రహదారులపై నిలుపుతున్నారు, ఈ కారణంగా తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి.విద్యార్థులు పాఠశాలలకు, ఉద్యోగులు కార్యాల యాలకు వెళ్లి రావడానికి ఎక్కువ సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేసున్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదంటున్నారు. నిత్యం నగరంలో నగరపాలక సంస్థ అధికారులు తిరుగుతున్న వారు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల రోజు రోజుకు ఆక్రమణలు పెరిగిపోతున్నాయని నగర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధించిన నగరపాలక సంస్థ అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమణాలు తొలగించి రాకపోకలు సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని నగర ప్రజల కోరుతున్నారు.



# మసీదుకు దారి వసతి కల్పించాలని ఎమ్మెల్యేకు ముస్లిం సోదరుల వినతి



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం రాజీవ్ నగర్ కాలనీ, కేఆర్ ఫంక్షన్ హాల్ పక్కన కొత్తపల్లి కి వెళ్లే దారిలో (మస్జిద్ – ఏ – కరీం కు దారి) వసతి కల్పించాలని ముస్లిం మైనార్టీ సోదరులు ఆయనకు విన్నవించారు. స్పందించిన పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి అక్కడ నూతనంగా నిర్మించిన మసీదును సందర్శించి పరిశీలించారు.వెంటనే మండల తహశీల్దార్ శివకుమార్ కు పిలిపించి ముస్లిం సోదరులు ఇక్కడ నూతనంగా మసీదు నిర్మాణం చేపట్టారని ఆ మసీదుకు రాకపోకలకు దారి సౌకర్యం కల్పించి, వాహనాలు పార్కింగ్ స్థలం చూపించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు చాన్ భాష, మో ధిన్ భాష బుజ్జు, బాబ్రీ, బాబ్జి, నౌలాక్, మస్జిద్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని మోడీ అబద్ధాలు చెప్పడం శోచనీయం

▪ భారీ నీటిపారుదల నిర్మాణాలు కాంగ్రెస్ పాలనలోనే ▪ ఏపిసిసి ముఖ్యనేత డా.ఎన్ తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి స్థాయిలో ఉన్న నరేంద్ర మోడీ పార్లమెంట్‌లో అబద్ధాలు చెప్పడం శోచనీయం అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. సాగునీటి ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలని పండిట్ నెహ్రూ అభివర్ణించారన్నారు. అదే విధానాన్ని కేంద్ర, రాష్ట్రాల్లో కొనసాగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు బడ్జెట్లో సింహభాగం సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించేవని, భారీ ప్రాజెక్ట్ లన్ని కాంగ్రెస్ పాలనలో నిర్మితమైనవే అని అన్నారు. ఏపి, తెలంగాణ రాష్ట్రాలకు జీవనాడైనా నాగార్జున సాగర్ కాంగ్రెస్ పాలనలో కృష్ణానదిపై నిర్మితమై ఉందన్నారు. అలాగే కుటుంబ వారసత్వంగా ప్రధాని పదవిపై కాంగ్రెస్ భావిస్తుందని ప్రధాని మోడీ వ్యాఖ్యల్లో వాస్తవం లేదన్నారు. 1989 నుండి ప్రస్తుతం వరకు నెహ్రూ కుటుంబీకులు ప్రధాని పదవుల్లో లేరని, ఆ మధ్య కాలంలో పివి, మన్మోహన్ పదవిలో ఉన్నారన్నారు. ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసిన ఘనత సోనియా, రాహుల్ గాంధీ లని, వీరిపై మోడీ, బిజెపి నేతలు పదేపదే ఆడిపోసుకోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. అంతేకాకుండాధనికకుటుంబనుండివచ్చిన రాహుల్ అత్యంత నిరాడంబరుడని, పేద కుటుంబం నుంచి వచ్చిన నరేంద్ర మోడీ అత్యంత ఆడంబర, విలాసవంతమైన జీవితం అన్నారు. లక్షలు విలువ చేసే సూటు, బూటు, కోటు, హ్యాటు ధరించే నిరాడంబర కోటీశ్వరుడు మోడి అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు

# మెరుగైన వైద్య సేవలందిస్తున్నరామాస్ శ్రీకర హాస్పిటల్

▪ హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ సి.రామాంజుల రెడ్డి ▪ నేడు రామాస్ శ్రీకర హాస్పిటల్ 7వ వార్షికోత్సవం



**కడప టౌన్,మేజర్ న్యూస్ :** కడప నగరంలోని కోటిరెడ్డిఉమెన్స్‌కాలేజీ ఎదురుగా నాగరాజుపేటలో ఉన్న రామాస్ శ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య సదుపాయాలు ఉన్నాయి. కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ఉమ్మడి కడప జిల్లా ప్రజలకు అందించేందుకు ఆసుపత్రి చైర్మన్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్,ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ సి. రామాంజుల రెడ్డి ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేశారు. రామాస్ శ్రీకర ఆసుపత్రిలో లభిస్తున్న వైద్య సేవలను 7 వ వార్షికోత్సవం సంధర్భంగా శనివారం ఆయన మీడియాకు వివరించారు. ఊపిరితిత్తుల వైద్య విభాగానికి సంబంధించి తాను వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.దగ్గు, ఆయాసం, ఊపిరితిత్తులలో నీరు, గాలి,నెమ్ము చేరుట తదితల ాలకు తమ ఆసుపత్రిలో అతునాతన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆస్తమా, టీబీ కేసులు, అలర్జీ,జలుబు,దగ్గు, గల్లలో రక్తం పడుటకు చూడటం జరుగు తుందన్నారు. బ్రాంకోస్కోపీ ద్వారా ఊపిరితిత్తులలో గడ్డలు తొలగిస్తామన్నారు. థొరకోస్కోపిద్వారా ఊపిరితిత్తుల నీరు పరీక్షిస్తామన్నారు. ఎముకలు,కీళ్లు నరాల వైద్య విభాగానికి సంబంధించి మోకాళ్ళ మార్పిడి, ఎముకలు,కీళ్లు,వెన్నెముక చికిత్స నిపుణులు డాక్టర్ పి.విశ్వేశ్వర్‌రెడ్డిఅందుబాటులో ఉన్నారని చెప్పారు. మోకాళ్ళ,కీళ్లు,తుంటి మార్పిడి చికిత్సలు ఆధునిక వసతి సౌకర్యాలు కలిగిన ఆపరేషన్ థియేటర్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. అన్ని రకాల దీర్ఘకాలి కనొప్పులకు చికిత్సచేయబడు తుందన్నారు. ఇంజక్షన్ థెరపీ ద్వారా కీళ్ల నొప్పులు తగ్గించడం జరుగుతుందన్నారు.జనరల్ సర్జరీ, సర్జికల్ గ్యాస్ట్రో విభాగానికి సంబంధించి ప్రముఖ జనరల్ సర్జరీ,సర్జికల్,గ్యాస్ట్రో వైద్య నిపుణులు డాక్టర్ డి.వి. నారాయణరెడ్డి వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. వేరికోస్ వెయిన్స్,24 గంటలు కడుపు నొప్పి, సాధారణ సర్జరీ లన్ని చేపడతాయన్నారు. దంత విభాగానికి సంబంధించి ప్రముఖ దంత వైద్య నిపుణులు,చైల్డ్ డెంటల్ సర్జన్ డాక్టర్ జి.ఎన్ దీప్తి ప్రియాంక అందుబాటులో ఉంటారని తెలిపారు.చిన్నపిల్లలకు ఇంప్లాంట్ పద్ధతి ద్వారా ఫిక్స్డ్ పళ్ళు, ఎత్తు,వంకర పళ్ళు సరి చేయడం జరుగుతుందన్నారు. అలాగే రూట్ కెనాల్, లేజర్ ట్రీట్మెంట్,సిమెంట్ ఫిల్లింగ్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. చెవి,ముక్కు, గొంతు వైద్య విభాగానికి సంబంధించి డాక్టర్ ఎన్.బాల గుర్రప్ప వైద్య చికిత్సలు అందిస్తారని తెలిపారు. చెవిలో చీము కారడం,వినికిడి లోపాలు, తల నొప్పి,ముక్కు వంకర,గొంతు గడ్డలు తదితరాలకు నాణ్యమైన వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు చెప్పారు. 24 గంటలు ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉంటాయని,యాక్సిడెంట్ కేసులు తీసుకోబడతాయన్నారు. పాము,తేలు కాటు,పాయిజన్ కేసులు




చూడబడతాయన్నారు.ఐ.సి.యు,ఐసీసీయు సౌకర్యాలు,అత్యాధునికపరికరాలతో ఆపరేషన్ థియేటర్‌ఉందన్నారు.అన్నిరకాలజ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్,వైరల్ ఫీవర్ లకు మెరుగైన చికిత్సలు అందుబాటులో ఉందన్నారు. డా.ఎన్టీఆర్ వైద్యసేవ పథకం,ఈ.హెచ్.ఎస్.,అన్ని రకాల హెల్త్ ఇన్సూరెన్స్ కార్డుదారులకు నగదురహిత వైద్య చికిత్సలు చేస్తామన్నారు. ఉమ్మడి కడప జిల్లా ప్రజలందరూ ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు రామాస్ శ్రీకర హాస్పిటల్,సెల్‌నెంబర్లు 9581501213, 9581601213 లకు సంప్రదించాలని వారు కోరారు

# ఆదాయ వనరుగా చెత్త - స్వచ్ఛాంధ్రే కూటమి వినూత్న కార్యక్రమం

– పొడి చెత్తకు నిత్యావసరాలు – ఇళ్ల ముంగిటకే స్వచ్ఛ రథాలు – వల్లూరులో స్వచ్ఛ రథాలకు ఘన ప్రారంభం..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** స్వచ్ఛతను ఆదాయ వనరుగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ రథాల కార్యక్రమాన్ని వల్లూరు మండల పరిధిలోని వల్లూరు గ్రామపంచాయతీలో శనివారం ఉదయం ఘనంగా ప్రారంభించారు, ఈ కార్యక్రమాన్ని వల్లూరు ఎంపీడీవో రఘురాం, డిప్యూటీ ఎంపీడీవో శ్రీధర్, వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డిలు కలిసి స్వచ్ఛ రథానికి జెండా ఊపి ప్రారంభించారు, ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటి నుంచి ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, ప్యాకెట్లు, గాజు సీసాలు, పాత పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, నూనె డబ్బాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ఇనుము, స్టీల్, అల్యూమినియం వంటి పొడి చెత్తను స్వచ్ఛ రథాల ద్వారా సేకరిస్తున్నట్లు తెలిపారు. సేకరించిన పొడి చెత్తను కేజీల రూపంలో తీసుకుని, వాటికి విలువ కట్టి ప్రజలకు 20 రకాల నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామని చెప్పారు. ప్రత్యేకంగా ఒక కేజీ ప్లాస్టిక్‌కు రూ.20 విలువ నిర్ణయించినట్లు అధికారులు వివరించారు, ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా మారడమే కాకుండా ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కూడా కలుగుతుందని పేర్కొన్నారు, అనంతరం వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పనికిరాని చెత్తకు కూడా విలువ కట్టి నిత్యావసర వస్తువులు అందించే వినూత్న ఆలోచనను అమలు చేసిన ఘనత ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడుదేననిఅన్నారు, స్వచ్ఛతను కేవలం కార్యక్రమంగా కాకుండా ఆదాయ వనరుగా మార్చిన ప్రభుత్వం ఇదేనన్నారు, ప్రజలు తమ ఇళ్లలోని పొడి చెత్తను స్వచ్ఛ రథాలకు అందజేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నిత్యావసర వస్తువులు పొందాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా సేకరించిన చెత్తకు సంబంధించిన నిత్యావసర వస్తువులను వల్లూరులోని గాంధీ బొమ్మ సమీపంలో ప్రజలకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శి సుబ్బరాయుడు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు..



# విద్యాంజలి కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధి



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** విద్యాంజలి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి పాఠశాలల అభివృద్ధి లో మనందరం భాగస్వాములు కావాలని ఎంఈఓశ్రీనివాసులుతెలిపారు.శనివారం సంబేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యాంజలి కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించారు ఈ కార్యక్రమాన్ని అమలు చేయ డానికి ఉపాధ్యాయులు ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలో ఉపాధ్యాయులకు అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ అవసరాలైన వాలంటీర్లు, ల్యాబ్, ఇన్ ఫ్రా లను పోస్ట్ చేయడం. సమాజం నుంచి సహాయం పొంది పాఠశాల అభివృద్ధికి డిజిటల్ ప్లాట్ ఫామ్ ఎంతో ఉప యోగపడుతుందన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ భాగం 1 భాగం 2 భాగం 3 గా ఉంటుందన్నారు. ఇది పూర్తి చేసిన తర్వాత ఏవైనా సమస్య ఎదురు అయితే ఓటిపి రాని యెడల నెట్వర్క్ చెక్ చేసుకోవాలన్నారు.డైరీ ఆఫీస్ రికార్డ్స్ తో క్రాస్ చెక్ చేసుకోవాలన్నారు. లాగిన్ మర్చిపోతే ఫర్ గాట్ పాస్వర్డ్ ఉపయోగించాలని సూచించారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయులు విద్యాంజలి కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 36 ఎర్రచందనం దుంగలు, 5 మంది స్మగ్లర్లను బైక్‌ను స్వాధీనం



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట మండలంలోని మన్నూరు పోలీస్ స్టేషన్‌లో శనివారంకడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ మీడియాసమావేశంనిర్వహించారు.ఈ సమావేశంలో నందలూరు, రాజంపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.నందలూరు,రాజంపేట పరిధిలో మొత్తం 36 ఎర్ర చందం దుంగలు స్వాధీనం చేసుకొని,5 మంది స్మగ్లర్లను అదుపులోనికి తీసుకున్నారు.ఇందులోనందలూరు కోనాపురం లో 21ఎర్ర చందం దుంగలు, బైక్‌ను నలుగురు స్మగ్లర్లు,రాజంపేట చెయ్యేరు అన్నమయ్య డ్యామ్ సమీపంలో 15 ఎర్ర చందనం దుంగలు ఒక్క స్మగ్లర్ ను అదుపులోనికి తీసుకున్నారు. ఎర్ర చందనం దుంగలను అటవీ శాఖ గోడౌన్ కు తరలించి, స్మగ్లర్ లను రిమాండ్‌కు తరలించారు.ఈ సమావేశంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# యస్‌పినీ కలసిన మండల అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్;** తిరుపతి జిల్లా కేంద్రం చేసిన తర్వాత మొట్ట మొదటిసారిగా పుల్లంపేట కు విచ్చేసిన ఎస్పి సుబ్బారాయుడు ను మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి పుల్లంపేటలో వున్న సమస్యలను పరిష్కరించాలని కోరగా అందులకుసానుకూలంగా స్పందించి ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ఇంచార్జ్ ముద్దా సుభాష్ రెడ్డి,ఈశ్వర్ నాయుడు, మండల అధ్యక్షులు పోలూరు కృష్ణమనాయుడు, కేశినేని నారాయణ నాయుడు, యూనిట్ ఇంచార్జ్ అణపాల చంద్ర,జీ.కే.సుబ్బారెడ్డి,బీ.సీ నాయకులు నూకల శరణం,బోడా వెంకటరమణ తదితర నాయకులు కలిశారు.

# గండి ఆలయ పునః నిర్మాణ పనులు పూర్తి చేయాలి

– దేవాలయాల సంరక్షణ సమితి అధ్యక్షుడు పి.శ్రీనాథ్ రెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాయలసీమ లోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గండి వీరాంజనేయ స్వామి ఆలయ పునః నిర్మాణ పనులు పూర్తి చేయాలని దేవాలయాల సంరక్షణ సమితి అధ్యక్షుడు పుప్పాల శ్రీనాథ్ రెడ్డి కోరారు. శనివారం దేవాలయాల సంరక్షణ సమితి సభ్యులతో కలిసి దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురుప్రసాద్ ని కలిశారు. అనంతరం ఆలయ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఆలయ పునః నిర్మాణ పనులు మొదలై ఐదేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ పూర్తి కాకపోవడం తీవ్ర విచారకరమన్నారు. భక్తుల విశ్వాసాలు, మనోభావాలను పరిగణలోకి తీసుకుని హనుమ జయంతి ఉత్సవాలకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### పలుచోట్ల ఆశ్రమాల్లో అందులకు వృద్ధులకు అన్నదానం



**పులివెందుల మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి యువనేత రాష్ట్ర వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి కుమారుడు రోహన్ నాగి రెడ్డి జన్మదిన వేడుకలను పులివెందుల పట్టణంలో ఘనంగా నిర్వహించారు వైఎస్ఆర్సిపి యూత్ నాయకుడు 20వ వార్డు ఇంచార్జ్ తరుణ్ అలియాస్ చిన్న ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు పట్టణంలోని శ్రీనివాస హాల్ సమీపంలో ఉన్న వీరనారాయణ స్వామి అందుల ఆశ్రమంలో. కేక్ కట్ చేసి అందులకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అలాగే పలుప్రాంతాల్లోఉన్నవృద్ధుల ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోహన్ నాగిరెడ్డి ఇలాంటిపుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. రాబోవు కాలంలో వైఎస్ఆర్సిపి కూడా యువతకు పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వైఎస్ఆర్సిపి బలోపేతంకావడానికియువత ఎంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు



# టిడిపి జిల్లా అధ్యక్షుని ఘనంగా సన్మానించిన టిడిపి నాయకుడు జహంగీర్



**బద్వేలు మేజర్న్యూస్ :** కడప జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చదివిరాల భూపేష్ ని గజమాలతో కడప జిల్లా పార్లమెంటరీ యువత ఉపా అధ్యక్షుడు జహీర్ భాష ఘనంగా సన్మానించాడు. కడపపట్టణంలోకడపజిల్లా అధ్యక్షునిగాప్రమాణస్వీకారంచేయు సందర్భంగా బద్వేల్నుంచిజహింగీర్భాష నాయకత్వంలో కార్యకర్తలను భారీగా చేరుకొని ప్రమాణస్వీకారం స్వీకారంచేసిన అనంతరం టిడిపి కడప జిల్లా అధ్యక్షుడుచదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ని జహంగీర్ తన అనుచరులతో గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# ఐటీ మంత్రి లోకేష్ బాబుని కలిసిన టి.సుదర్శన్ రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం బూత్ కమిటీల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలుగు యువత రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు టి.సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. అందులో భాగంగా రాష్ట్ర ఐటీ,మానవ వనరులశాఖమంత్రినారాలోకేష్ బాబునుసుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగాకలిశారు. తాను పార్టీ కోసం చేసిన సేవలను,నిర్వహిస్తున్నటువంటికార్యక్రమాలనుమంత్రి దృష్టికి తీసుకెళ్లగా ప్రత్యేకంగా ప్రశంసించారన్నారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి నామి నేటెడ్ పదవుల్లోప్రాధాన్యతఉంటుందని హామీ ఇచ్చారన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలోపరిస్థితులుచక్కబట్టేందుకుచర్యలుచేపట్టడంజరిగిందని తెలిపాన్నారు.వర్ధమాన రాజకీయాల్లో నారా లోకేష్ ఒక సంచలమని,ఏపీ అభివృద్ధిలో ఆయనక్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. యువ మంత్రిని కలుసుకోవడంతనకుఎప్పుడూ ప్రత్యేకమేనని ఆయన సూచనలు,సలహాలు పాటించి త్వరలో జరుగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి క్లీన్ స్వీప్ చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

# కూల్చాల్సింది ఆలయాలు కాదు అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే టిడిపి నాయకుల విలాస గృహాలను

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** పట్టణంలో కూల్చాల్సింది ఆలయాలు కాదని, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మార్చి ధనార్జన చేస్తున్న టిడిపి నాయకుల విలాస గృహాలనని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం రాత్రి స్థానిక యర్రగుంట్ల రోడ్డులో ఫారెస్ట్ అధికారులు తొలగించిన వారాహి అమ్మవారి ఆలయాన్ని ఆయన వైసీపీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి హిందువుల మనోభావాలు అప్రతిష్టపాలు చేసేలా ఆలయాలను కూల్చివేస్తూ, నిత్యం సనాతన ధర్మం అని చెప్పుకొని తిరిగే కూటమి ప్రభుత్వం ఇలా వారాహి అమ్మవారి ఆలయం కూల్చివేయడం చాలా బాధాకరం అన్నారు. కూటమి ప్రభుత్వం లో తిరుమల, సింహాచలంలో తొక్కిసలాట జరిగి భక్తుల మరణాలు, దుర్గ గుడికి కరెంట్ కట్ చేయడం వంటి దుర్మార్గాలు చోటు చేసుకున్నాయని విమర్శించారు. గత 17 సంవత్సరాలుగా ఫారెస్ట్ అధికారులకు అడ్డురాని ఈ గుడి త్వరలో వారాహి అమ్మవారి ఆలయం, విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలోనే తొలగించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. ఫారెస్ట్ అధికారులు కూల్చివేసిన ఈ ఆలయాన్ని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున తమ సొంత ఖర్చు సుమారు 5 లక్షల రూపాయలతో పునర్నిర్మిస్తామని అన్నారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలు జరిపే తెలుగుదేశం కౌన్సిలర్లకు సంబంధించిన విలాస మందిరాలను తొలగింపచేసి, అక్కడి నివాసితులకు ఎటువంటి ఇబ్బందిలేకుండాచర్యలుతీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కడపజిల్లావైసీపీఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్, పట్టణ వైసీపీ అధ్యక్షులు భూమిరెడ్డి వంశిధర్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు మార్తల ఓబుళరెడ్డి, కౌన్సిలర్గరిశపాటి లక్ష్మీదేవి, నాయకులుభీమునిపల్లెనాగరాజు, మహిళా నాయకురాలు పార్వతీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసులు విచారణను వేగవంతం చేయాలి

### – కేసుల విచారణలో ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలి – గాలివీడు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ



**గాలివీడు,మేజర్న్యూస్;** పోలీస్ స్టేషన్లో నమోదైన వివిధ రకాల కేసుల విచారణను వేగవంతం చేయాలని తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుమిల్లి తెలియజేశారు. ఆయన శనివారం స్థానికపోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాంబ్లింగ్ గ్యాంబ్లింగ్ , క్రికెట్ బెట్టింగు, అక్రమ రవాణా, గంజాయి మాదకద్రవ్యాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. మహిళల చట్టాలు బాల్యవివాహాలు మత్తు పదార్థాలు వాడకం క్రికెట్ బెట్టింగు తదితర వాటిపై యువతకు అవగాహన కల్పించాలని తెలిపారు. నేరాల నియంత్రణలో ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసులకుసూచించారు. దొంగతనాలను అరికట్టడానికి సిసి కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి అని వీటిని వివిధ కుడళ్ళలో ఏర్పాటు చేయించడం మంచిదని పేర్కొన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రికార్డులు, పెండింగ్లో ఉన్న పలు కేసులపై సమగ్రంగా సమీక్షించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్కు ఆనుకుని ఉన్న సుమారు 1.8 ఎకరాల స్థలాన్ని కూడా ఎస్పీ పరిశీలించారు. ఆ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన అవకాశాలను పరి శీలిస్తూ, త్వరలోనే ప్రాజెక్ట్ను అమలు చేసి బిల్డింగ్లను నిర్మించి అర్హత కలిగినవారికిబాడుగకుఇవ్వనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో రాయచోటి డిఎస్పిఎంఆర్ కృష్ణ మోహన్,లక్కిరెడ్డిపల్లిసిఐహెచ్కృష్ణంరాజు,గాలి వీడు ఎస్ఐ నరసింహారెడ్డి,పోలీసుసిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులే దేశానికి వెన్నెముక.. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి



**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** సింహాద్రిపురంమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మరియు సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యశుద్ధితో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ నైపుణ్యం సాధించాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాలను ఉపయోగించుకుని తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన విద్యార్థులే రేపటి దేశ పౌరులని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అందిస్తున్న నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామీణ ప్రాంతవిద్యార్థులు సైతం ప్రపంచ స్థాయి ప్రతిభను కనబరచాలనిఉత్సాహపరిచారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందనిహామీఇచ్చారు. వార్షికోత్సవం సంద ర్భంగా విద్యార్థులు ప్రదర్శించినసాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు సభికులను విశే షంగా ఆకట్టుకున్నాయి. అనంతరంగతవిద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, క్రీడల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తిరుమల లడ్డు ప్రసాదం సమస్య తప్ప

### ఇక ఏ సమస్యలు ఈ కూటమి ప్రభుత్వానికి ఇంకా ఏమి కనిపించట్లేదా .



**పులివెందుల మేజర్ న్యూస్:** లడ్డు కల్తీ జరగలేదన్న విషయమై దర్యాప్తు సంస్థలు నివేదికను కూడా సమర్పించడం రాష్ట్ర ప్రజలందరూ చూడడం జరిగింది.. ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ప్రతినెలా ఏదో ఒక కొత్త అంశంతో ముందుకు సాగుతోంది ఈ కూటమి.. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ మొండి చేయి చూపించింది దాని గురించి కూటమి మాట్లాడదు, రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంత అనే విషయం కూడ కూటమి మాట్లాడద్దు,19 నెలలవుతా ఉంది నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వలేదు, ఆడబిడ్డ నిధి ప్రతినెలా 1500 అన్నారు, బీసీలకు సబ్ ప్లాన్ అన్నారుదానిఊసేలేదు,బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామన్నారు అది ఇవ్వలేదు, కూటమి ప్రభుత్వంఏర్పడినప్పటినుంచికొత్త పెన్షన్లు అటకెక్కాయి.. ప్రతినెల ఏదో ఒక సమస్యను సృష్టించి ప్రజలను తప్పు దోవ పట్టించడమే కూటమి ఒక బ్రహ్మాస్త్రంగా పెట్టుకుంది.కూటమి అధికారంలోకి రావడానికి మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను త్వరగా పూర్తి చేయాలని,రాష్ట్ర ప్రజల సమస్య లను తీర్చాలని ప్రజల తరపున మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నాం.. వైసీపీ బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్లూరు సుదర్శన్ మున్సిపల్ కోప్షన్ మెంబెర్ దాసరి చంద్రమౌళి వైసీపీ జిల్లా యువజన విభాగ కార్యవర్గ సభ్యుడు లక్ష్మి రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలోవైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి దేవర శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు

## బండ్ల గణేష్‌కు స్వాగతం పలికిన మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి



**పెనగలూరు మేజర్‌న్యూస్:** సినీ నిర్మాత బండ్ల గణేష్ అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయిన సమయంలో మొక్కుకున్న ముక్కును తీర్చుకునేందుకు ఈనెల 19న షాద్ నగర్ లోని తన నివాసం నుండి సంకల్ప యాత్ర ప్రారంభించి నేడు 19వ రోజు రైల్వేకోడూరు నియోజకవర్గంలోని కొర్లకుంట దగ్గరికి చేరుకున్న సందర్భంలో ఆయన కలిసి ఘనంగా సన్మానించిన పెనగలూరు మండల అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి

## ఎస్సై హనుమంతును మర్యాదపూర్వకంగా కలిసిన హర్షారెడ్డి

**పోరుమామిల్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లకు ఇటీవలబదిలీపైవచ్చిన ఎస్సై హనుమంతునుపోరుమామిళ్లమండలంముసలిరెడ్డిపల్లెపంచాయతీ పరిధిలో నిలచ్చంపల్లెఆయకట్టుచైర్మన్‌పాలకొలనుహర్షరెడ్డిమర్యాదపూర్వకంగా కలిశారు.




## రంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పులివెందుల పట్టణంలోని రంగనాథ స్వామి రథోత్సవ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. రంగనాథ్ స్వామి రథోత్సవ కార్యక్రమం సందర్భంగా పులివెందుల ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పట్టణ అధ్యక్షుడుహాల్ గంగాధర్ రెడ్డి వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయ నిర్వాకులు వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం రంగనాథ స్వామి రథోత్సవ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. రంగనాథ స్వామి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఎల్లవేళలా ఉండాలని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవ కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గం లోని ఫల ప్రాంతాలనుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి రంగనాథ స్వామి దర్శించుకున్నారు ఆలయ అర్చకులు కూడా భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## టీడీపీ బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ కార్యక్రమం

– స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు



**సిద్ధవటం, మేజర్ న్యూస్ ;** గత ప్రభుత్వ రాక్షస పాలనకు చరమగీతం పాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తీసుకున్న ఏక తత్వ నిర్ణయాలలో ఏర్పడిన సునామీలో వైఎస్ఆర్సిపి నీ మట్టికరిపించి అఖండ మెజారిటీతో ప్రభుత్వాన్ని నిర్మించిన కూటమి పార్టీలు తమకు వీక్‌గా ఉన్న బూతులను ఎంచుకొని ఫేస్ 1లో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర టిడిపి పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళగిరి కేంద్ర కార్యాలయంలో బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ ఫిబ్రవరి 2026 కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని పలువురు డైరెక్టర్లు చైర్మన్లు నాయకులు వీకు బూత్ అసైన్ లీడర్లుగా ఏర్పడి వారికి కేటాయించిన బూతులలోని పరిస్థితు లను గెలవాల్సిన విధివిధానాలను పార్టీకి తెలియ జేయడానికి ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు వీక్ బూత్ అసైన్ లీడర్గా పాల్గొనడం జరిగింది. తనకు కేటాయించిన బూతులలోని ప్రస్తుత పరిస్థితులను, కార్యకర్తల మనోభావాలను, గెలవాల్సిన విధివిధానాలను పార్టీకి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీలోని పలువురు సీనియర్ నాయకులు ఎమ్మెల్యేలతో మెంటర్లను ఏర్పాటు చేసి వర్క్ షాప్ కార్యక్రమమునకు మంత్రి టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వచ్చి తమ అమూల్యమైన సందేశాన్ని నాయకులకు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సిద్ధవటం మండలనాయకులుసింగిల్ విండోచైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు , మాజీ మండల అధ్యక్షులుమోహన్‌రెడ్డి , శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## నలవీర గంగాభవానీని దర్శించుకున్న ఎన్.సేతు కుటుంబ సభ్యులు

– ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** చిన్నతిప్పసముద్రం గ్రామంలో వెలసిన నల్లవీర గంగాభవానీ అమ్మవారిని విజయభారతి విద్యాసంస్థ చైర్మన్ డాక్టర్ నల్లుస్వామి సేతు శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఇందులో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం అందించారు. ఈ సందర్భంగా ఎన్. సేతు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా నలవీర గంగాభవాని ప్రసిద్ధిగాంచారన్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ జాతరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాల నలుమూలల నుండి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారన్నారు. అమ్మ వారి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు పారపట్ల సురేందర్ రెడ్డి,పగడాల నాగేంద్ర తదితరులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేతు మరియు ప్రిన్సిపాల్ నిశ్చిత సేతు,రెడ్డిరాణిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓసూరి కిరణ్ కుమార్,ఎంపీటీసీ సభ్యులు అడపాల మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిదారికి ఆర్థిక సహాయం అందజేత



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం వై కోట గ్రామానికి చెందిన కొత్తపల్లి పార్వతి గారి చిన్నారి తరపున కుటుంబ సభ్యుడు కొత్తపల్లి విజయ్ కుమార్‌కి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 4,07,406/- విలువైన చెక్కును వారి నివాసం వద్ద టిడిపి నాయకురాలు ముక్కా వరలక్ష్మి చెక్కు అందజేశారు. ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ"ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్యకుప్రభుత్వంఅండగానిలుస్తుంది. అవసరంలోఉన్నఅర్హులైన కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా నిరంతరం చర్యలు తీసుకుంటున్నాంఅని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సిద్దిఖీ మస్జిద్ (మర్కస్) నూతన కార్యవర్గం ఎంపిక

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీనివాసనగర్‌లో వున్న సిద్దిఖీ మస్జిద్ (మర్కస్) నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శనివారం కడప జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్స్పెక్టర్ వసీంవారికి నియామకపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా నూతనకార్యవర్గఅధ్యక్షుడిగా బి. అబ్దుల్‌లతీఫ్,ఉపాధ్య క్షుడిగా వై.ఎస్. మహ్మద్ గౌస్, కార్యదర్శిగా టి.మహబూబ్ బాషా, జాయింట్ సెక్రటరీగాషేక్అల్తాఫ్‌హుస్సేన్,కోశాధికారిగా ఎం.అల్తాఫ్‌హుస్సేన్, సభ్యులుగా మౌలానా కె.మహబూబ్‌బాషా,మౌలానామహబూబ్ బాష, కె.తాజుద్దీన్, ఎస్. ఖాజాహుస్సేన్, కె.ఎస్. నయాబ్ రసూల్, రహమతుల్లా లను ఎంపిక చేశారు.



## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

– చెత్త కేంద్రం పరిశీలన – జడ్పీ సీఈవో ఓబుళమ్మ



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని సంజీవరెడ్డిపల్లె గ్రామంలోని చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని ఎంపీడీవో సుబ్బారెడ్డి తో కలిసి జెడ్పి సీఈవో ఓబులమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంటి దగ్గరకు వచ్చే బండ్లలో చెత్తను వేయాలని ఆమె తెలిపారు. అలాగే సంజీవరెడ్డి పల్లె గ్రామం చెత్త నుండి సంపద తయారు కేంద్రం బాగా పనిచేస్తుందని, పంచాయతీకార్యదర్శి సత్యవాణిని అభినందించారు. మండలంలోని అన్ని గ్రామలలో చెత్త నుండి సంపద తయారీ చేసే కేంద్రాలను అభివృద్ధి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి,డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ యాదవ్ , పంచాయతీకార్యదర్శి సత్యవాణి,ఇతర పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జయరామయ్యను ఘనంగా సన్మానించిన రేగడి ప్రసాద్ కుమార్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రఖ్యాతిగాంచిన రామయ్య కాలేజెస్ అండ్ రామయ్య మెడికల్ కాలేజ్ చైర్మన్ జయరామయ్య మదనపల్లికి విచ్చేసిన సందర్భంగా ఆయనను రాయల్ యూత్ మహిళా వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు అండ్ చైర్మన్ రేగడి ప్రసాద్ కుమార్ సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకొని దుశాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యా మరియు వైద్యరంగాల్లో ముఖ్యంగా రామయ్య కాలేజీలు మరియు రామయ్య మెడికల్ కాలేజ్ ద్వారా సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలను ప్రశంసిస్తూ జయరామయ్యకి హృదయపూర్వక స్వాగతం పలికారు. మహిళా సాధికారత,యువత నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా రాయల్ యూత్ మహిళా వెల్ఫేర్ సొసైటీ చేపడుతున్న కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఈ భేటీ ఎంతో ఆత్మీయంగా,సానుకూల వాతావరణంలో జరిగింది.



## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌నుసన్మానించిన మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవును, బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షుడు వీరనారాయణరెడ్డిని మైదుకూరు పురపాలక చైర్మన్ కార్యాలయంలో శనివారం పురపాలక చైర్మన్ మాచనూరు చంద్ర వారికి పూలమాలలతో , శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రంగస్వామి ,ఏఇ నిరంజన్ రెడ్డి ,మాచనూర్ పవన్ కళ్యాణ్, సుదీర్, సునీల్, యాపరాల సుబ్బారావు, బాలరాజు, సౌఖత్ ఆలీ, అక్బర్, షాషా, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# చూద్దాం అంతా సరి చేద్దాం

▪ హెల్మెట్ వాడడం ప్రాణాన్ని కాపాడడం ఒక్కటే ▪ చిట్వేల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ ఎల్, సుబ్బారాయుడు,



**చిట్వేలి, మేజర్‌న్యూస్;** చూద్దాం అంతా సరి చేద్దాం అంటూ తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్, సుబ్బారాయుడు, రేణిగుంట డి.ఎస్.పి శ్రీనివాస్ రావు, తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ చిట్వేలి మండల పోలీస్ స్టేషన్ను శనివారం, తనిఖీ చేశారు. 125 సంవత్సరాల చరిత్ర కలిగిన బ్రిటిష్ కాలం నాటి స్టేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ భవనం పైకెక్కి పూర్తిస్థాయిలో భావన పురోగతి మరమ్మత్తులు ఎక్కడ చేపట్టాలి అన్న విషయాలపై ఆయన ఆరా తీశారు. కేసుల పురోగతి వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు చట్టాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాల న్నారు. చిన్నపిల్లలకు బైక్ ఇవ్వడం ప్రమాదకరమని తెలియజేశారు. ఒక్క హెల్మెట్ ధరిస్తే అది మన ప్రాణానికి రక్షణగా నిలబడుతుందని గుర్తు చేశారు. హెల్మెట్ ధరించకుండా రోడ్డుపైకి బైక్ పై ప్రయాణం సురక్షితం కాదని తెలియజేశారు. గంజా, ఎర్రచందనం, రవాణా వంటి వాటిపై ఈ ప్రాంతం విషయాలను అడిగి తెలుసుకున్నారు. రెండు జిల్లాల సరిహద్దు వద్ద ఉన్న చెక్ పోస్ట్ విషయాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. చిట్వేలి మండల పరిసర ప్రాంతాలు పట్టణంలో ట్రాఫిక్ అంటి విషయాలపై అడిగి తెలుసుకున్నారు. అంతా సరి చేద్దామని ప్రజల సహకారంతోనే అది సాధ్యమని పోలీసులకు ప్రజలు సహకరించాలని తిరుపతి జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. అనంతరం సిబ్బందితో కాసేపు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గ రూరల్ సీఐ శ్రీనివాసులు, చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్, ఓబులవారిపల్లి ఎస్సై రమేష్, చిట్వేలి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దాసిరెడ్డి వారి శ్రీమంత వేడుకల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి రెండవ కుమార్తె పూజిత శ్రీమంత వేడుకలు స్థానిక రాయల్ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల వైకాపా పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు పులివెందుల ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ కౌన్సిలర్లు హాజరయ్యి పుట్ట బోయే బిడ్డ తల్లి ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆశీర్వచనాలు అందించారు అనంతరం గంగాధర్ రెడ్డి ఏర్పాటుచేసిన విందులో పాల్గొని వైసీపీ నాయకులతో కొంత సమయం శ్రీమంతం వేడుకలలో పలువురితో ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి పిఏ రాఘవ, కౌన్సిలర్ కోడి రమణ, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడుపార్నపల్లికిషోర్,బిదినంచెర్ల బ్రహ్మానందరెడ్డి, వైసిపి నాయకులు కోళ్ల భాస్కర్, పద్మనాభ రెడ్డి, కనక,యర్వా వెంకటసుబ్బయ్య, తోటం శెట్టి హరి,చంద్రమౌళి, సీకే వెంకట నాథ్ రెడ్డి గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ లడ్డులు కల్తీ చేసింది వాస్తవం

తప్పు చేసి కూడా బొకాయించడం వైసిపి కె చెల్లింది – రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త శ్రీ అతికారి కృష్ణ



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్;** తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీపై సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, నిర్వహించిన విలేకరుల సమావేశంపై వైసీపీ నేతలు నోటి కిష్టానుసారంగా మాట్లాడటంపై సభ్య సమాజంలోని ప్రజలు వైసిపి నాయకులను చూసి ఇలాంటి నాయకుల మన రాష్ట్రంలోఉంది అని తలవంచుకుంటున్నారనీ జనసేన పార్టీ రాష్ట్ర అతికారి కృష్ణ అన్నారు. శని వారం కడప జిల్లా రాజంపేట మండలం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలో మాజీ టీటీడీ చైర్మన్, వైసీపీ ఎంపీ వై వి సుబ్బారెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన నోటి నుండి శ్రీవారే నిజాలు ప్రజలకు తెలిసేలాగా చేశారని స్పష్టం చేశారు.గతంలో వైసీపీ నేతలు కడపలో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి బాబాయ్ నీ చంపి గుండెపోటు అని చెప్పారనీ, తర్వాత హత్య అని తెలిసిన తరువాత ప్రభుత్వంపై వేశారని గుర్తు చేశారు. ఈ సంఘటనలు దృష్టిలో ఉంచుకొని, తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు కల్తీ అయ్యిందని చెప్పిన వైవి సుబ్బారెడ్డికి కూటమి ప్రభుత్వం స్పందించి ఆయనకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ కల్తీ లడ్డూల్లో 58 లక్షల 70 వేల కేజీలు నెయ్యి సరఫరాలో సుమారు 58 లక్షల పామాయిల్ వాడారని, ఇందులో 1.70 వేల కేజీలు యాంటీ ఆక్సైడ్స్, ఈస్టర్స్, మోనోగ్లిజరిట్ రసాయనాలను ఉపయోగించి లడ్డూలు తయారు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం సంస్థ అయ్యిన చీణదీదీ తన నివేదికలో వెల్లడించదని తెలిపారు. గత ప్రభుత్వం వైసీపీ హయాంలో దోచుకోవడానికి మద్యం, ఇసుక, రేషన్ బియ్యం చివరికి శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేయడం హిందువుల మనోభావాలను దెబ్బతీసే అంత ధైర్యం ఎక్కడినుండి వచ్చిందో అర్థం కావడం లేదు



అన్నారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామితో పెట్టుకున్నావు వారికి పుట్టగతులు ఉండవన్నారు. సకల శాఖ మంత్రి పంపించే స్క్రిప్ట్ వైసీపీ నేతలు చదివే పరిస్థితి నెలకొందని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల లైటింగ్ విషయంలో కూడా గత ప్రభుత్వం సిలువ ఆకారం వచ్చే విధంగా వేసినప్పుడు అక్కడ ఉన్న శ్రీవారి భక్తులు ప్రతిఘటించడంతో టీటీడీ అధికారులు స్పందించి సిలువ లైటింగ్ తీసివేశారని గుర్తు చేశారు.అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన చేసిన వ్యాఖ్యలు పైన ఘాటుగా అతికారి కృష్ణ , కడప జిల్లా నాయకులు జీవి రమణ స్పందించారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా జనసేన నాయకులు జీవి రమణ ,గీతాంజలి విద్యాసంస్థలు అధినేత ఎస్ వి రమణ , ఒంటిమిట్ట సింగిల్ విండో చైర్మన్ జయ కృష్ణ , సిద్ధవటం మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త శ్రీకాంత్ , బలిజి సేన జిల్లా అధ్యక్షులు కేవస్ నరసింహా , బండారు బాలయ్య ,కోరముట్ల హరి , ఒంటిమిట్ట నాయకులు మల్లేశ్వర రెడ్డి, నిత్యానంద రెడ్డి, కత్తి అయ్యావారు అయ్య,, బాబీ, అదృష్ట మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షునిగా రఫీ ఎన్నిక..



**ములకలచెరువు మేజర్ న్యూస్ :**
ములకల చెరువు మండలంలోని ఆటో యూనియన్ లు మరియు డ్రైవర్ లు సమావేశం స్థానిక షాదిమహల్‌వద్ద ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు అందరూ కలిసి మండలం ఆటో యూనియన్ అధ్యక్షుడుగా రఫీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పాలగిరి సిద్దప్ప మరియు తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగు యువత మాజీ అధ్యక్షులు అగ్రహారం కాలేశా లను ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ పాలగిరి సిద్దప్ప ఆటో డ్రైవర్ లను ఉద్దేశించి మాట్లాడారు ప్రయాణికులు ఇబ్బంది కలగకుండా, స్త్రీల పట్లా మర్యాద పూర్వకంగా మల్చుకోవాలని అలాగే ప్రతి డ్రైవర్ డ్రెస్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండ ఉండాలని, ప్రమాదన్ని నీవరించడం డ్రైవర్ ముఖ్యపత్ర ఉందని, మద్యం సివించి వాహనాలను నడపరాదు అని తెలిపారు..మీకు ఏ సమస్య వున్నా తమ దృష్టికి తేవాలని, తక్షణమే స్పందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్, అగ్రహారం జహీర్, చాను, భాస్కర్ నాయుడు, పక్కిర్ గౌస్ బాషా,ఖాదర్ బాషా, మహబూబ్ బాషా, మస్తాన్,బావాజీ, రియాజ్, చాను, సయ్యద్ బాషా, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆటో డ్రైవర్ లు తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందేలా చూడాలి

– ఫుడ్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ చిత్త విజయ ప్రతాపరెడ్డి



**తొండూరు మేజర్ న్యూస్:** విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందేలా చూడాలని ఫుడ్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ చిత్త విజయ ప్రతాపరెడ్డి అధికారులకు సూచించారు.కడపజిల్లా తొండూరు మండల కేంద్రంలో అంబేద్కర్ గురుకుల పాఠశాలనురాష్ట్రఫుడ్‌కమిషనర్ విజయప్రతాప్‌రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం ,అల్పాహారం,తాగునీరు,వంటగది నిర్వహణ,తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.గురుకులంలో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత,మెనూ పాటింపు,వంట సామగ్రి నిల్వ,శుభ్రత వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన వంటగది,స్టోర్ రూమ్,డైనింగ్ హాల్‌నుపరిశీలించిమంచిపోషకాహారం అందించడం అత్యంత కీలకమన్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్,వంట సిబ్బంది,సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి శుభాకాంక్షలు

వైయస్సార్సీపి నాయకుడు కుంట్లపల్లి వెంకటేశ్వర రెడ్డి



**కడప మేజర్ న్యూస్ :**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని కలసిన వైయస్సార్ కడప జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ కుంట్లపల్లి వెంకటేశ్వర రెడ్డి, అయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం యువత కష్టపడి పనిచేసి ముందుకు సాగాలని కోరారు. యువత నిరంతరము పార్టీ కోసమే కృషిచేసి మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎంను చేసుకున్నందుకు కష్టపడాలని ఆయన సూచించారు..

## టిడిపి కడప జిల్లా అధ్యక్షుడిగా భూపేష్ సుబ్బిరామిరెడ్డి

శుభాకాంక్షలు తెలిపిన వి.ఎస్. అమీర్ బాబు

**కడప మేజర్‌న్యూస్ :** కడప జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన యువకుడు భూపేష్ సుబ్బిరామిరెడ్డిని ఆయన ప్రమాణ స్వీకార శుభ సందర్భంగా శనివారం ఘనంగా సన్మానించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్. అమీర్ బాబు, సభ ప్రాంగణంలో భూపేష్ సుబ్బిరామిరెడ్డికి శాలువ కప్పి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు, పార్టీ పటిష్టత, యువతకు నాయకత్వ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా అధ్యక్షుడిగా భూపేష్ సుబ్బిరామిరెడ్డి నియామకం కీలకమని అమీర్ బాబు పేర్కొన్నారు, ఆయన నాయకత్వంలో కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడాలని, ప్రజా సమస్యలపై పోరాటంలో ముందుండాలని ఆకాంక్షించారు, యువకుడైన భూపేష్ సుబ్బిరామిరెడ్డికి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పార్టీ భవిష్యత్తుకు దోహదపడుతుందన్నారు..



# శనగకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కొనాలి

- జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎం.వి.సుబ్బారెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** శనగ పంటకు గిట్టుబాటు అయ్యేలా మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం మార్క్స్ భవన్లో ఏపీ రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఖరీఫ్‌లో వర్షాలు తక్కువ కావడంతో రైతులు పంటలు పండించకుండా దిగాలు పడిన నేపథ్యంలో రబీలో వర్షాలు పడి రైతులు పప్పు శనగ పంటను జిల్లావ్యాప్తంగా 63,427 హెక్టార్లలో సాగు చేశారన్నారు. ప్రధానంగా జమ్మలమడుగు, కమలాపురం, పులివెందుల, నియోజకవర్గాలలోని రైతాంగం ఈ శనగ పంట సాగు చేసి సకాలంలో చీడపీడను ఎదుర్కొని అధిక వర్షాలు కురిసినకూడాపంట నష్టపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో ప్రస్తుతం రైతులకు పంట చేతికి వచ్చే దశలో ఆశాజనకంగా ఉందని అన్నారు. రైతుల తమ పంటను అమ్ముకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం క్వింటాకు రూ.5850 కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి పంట కొనుగోలు చేసినప్పుడే రైతులకు కొంత మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం యంత్రాంగం రైతాంగంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘంజిల్లాసమితిసభ్యులుచిన్నప్పరెడ్డి, మహానంద రెడ్డి,వెంకటసుబ్బయ్య,జయరామిరెడ్డి, విష్ణు మోహన్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామజాతర వేళ శివపురంలో వీధిదీపాల వెలుగులు

- సర్పంచ్ గంగులమ్మకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** మండలంలోని శివపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్.గంగులమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి పల్లెలో వెలగని వీధిలైట్లకు మరమ్మత్తులు చేసి,పూర్తిస్థాయిలో పనిచేయని లైట్లు స్థానంలో కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం సర్పంచ్ గంగులమ్మ మాట్లాడుతూ నేడు గ్రామంలో గ్రామజాతర జరుగనున్న నేపథ్యంలో,అదేవిధంగా వచ్చేవారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు.కాబట్టి ప్రజలు ఎవరు ఇబ్బందులు వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దీంతో గ్రామస్తులు సర్పంచ్ గంగులమ్మకి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలోగ్రామకమిటీఅభివృద్ధి చైర్మన్ టి.నరసింహులు, గ్రామ కార్యదర్శి పద్మనాభం,లైన్మెన్ కార్యదర్శి సాగర్ ప్రజలు పాల్గొన్నారు.

# మద్యము ధరలు పెంచిన కూటమి ప్రభుత్వం

**పీలేరు మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులకు మద్యం ధరలను పెంచింది. చీప్ లిక్కర్ అన్ని రకాల బీర్ల పై ధరలను పెంచలేదు. ప్రతి క్వార్టర్, హాఫ్ క్వార్టర్, ఫుల్ బాటిల్ పైన పది రూపాయలు పెంచింది . ప్రతి దినం కోట్ల విలువ చేసే మద్యాన్ని మందుబాబులు తాగేస్తున్నారు. ఎన్నికల ప్రచార సభలలో మందుబాబులకు నాణ్యమైన మద్యాన్ని గ్రామాలలో , పట్టణాలలో పెట్టిస్తానని తెలిపారు. మాట మేరకు మద్యం దుకాణాలను పెట్టారు. లైసెన్సులు లాటరీ పద్ధతిలో నిర్వహిస్తామని చెప్పి ఆ లాటరీ పద్ధతి ద్వారానే నిర్వహించారు. ప్రస్తుతం బాటిల్ పై పది రూపాయలు పెంచినప్పటికీని లెక్కచేయకుండా మందుబాబులు మద్యానికి బానిస అవడంతో కొనుగోలు చేస్తున్నారు. పీలేరు సర్కిల్ పరిధిలో సుమారు ప్రతిదినం 25 లక్షల మద్యం వ్యాపారం జరుగుచున్నది. గత ప్రభుత్వం మద్యం దుకాణాలను గ్రామాలకు దూరంగా ప్రభుత్వమే నిరుద్యోగ యువకుల ద్వారా నిర్వహించింది. ప్రభుత్వం మారడంతో ఆ నిరుద్యోగులు రోడ్డున పడ్డారు. కల్తీ మద్యం విక్రయిస్తున్నారని వాటిని తాగి వందల మంది చనిపోయారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నాణ్యమైన మద్యాన్ని విక్రయిస్తామని తెలిపింది. ప్రస్తుతం అదే జరుగుతున్నది. మూడు నెలలకు మునుపు అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జ్ స్పిరిట్ తో తయారుచేసిన కల్తీ మద్యాన్ని అమ్మిన విషయం అందరికీ తెలిసిందే. వారు చేస్తే తప్పు మీరు చేస్తే ఒప్పు అని మందుబాబులు బహిరంగంగా అంటున్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం..



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలో శనివారం బాల్య వివాహాల వల్ల భవిష్యత్తులో బాలికల జీవితాలు అంధకారంలో మునుగుతాయని జిల్లా చిల్డ్రన్ యూనిట్ కౌన్సిలర్ షకీలా భాను హితబోధ చేశారు.బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల శారీరక, మానసిక, విద్య మరియు సామాజిక అభివృద్ధిని దెబ్బతీస్తాయన్నారు. దీంతోపాటు మాతృ మరణాలు, రక్తహీనత, పోషకాహార లోపం, చదువు మానేయడం వంటి తీవ్రమైన ఆరోగ్య విద్యా సంబంధిత అనర్థాలకు దారి తీస్తాయన్నారు. బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరు అవగాహన పొంది ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే నిరోధానికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామచంద్ర, మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు రామాంజులు, చెంగన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ వర్సిటీలో మేధోసంపత్తి హక్కులపై అవగాహన సదస్సు

- సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన - వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు మేధో సంపత్తి హక్కులపై అవగాహన సదస్సు మరియు సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రభుత్వ నిధుల పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం,సృజనాత్మక రచనలను రక్షించడం, సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రములు, స్టార్టప్‌లు, పరిశోధకులు,పరిశ్రమ నిపుణులను శక్తివంతం చేయడం లక్ష్యంగా ఈ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఇన్నోవేటివ్ స్కీమ్‌లోని మేధోసంపత్తి హక్కుల భాగం కింద మిట్స్ మేధో సంపత్తి ఫెసిలిటేషన్ సెంటర్ విభాగం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఐపిఆర్ అవగాహన, అన్ని రకాల పరిశ్రమలకు ప్రభుత్వ నిధుల పథకాలు అనే అంశంపై న్యూఢిల్లీకి చెందిన భారత ప్రభుత్వం వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల ఆవిష్కరణలు,సంప్రదాయ జ్ఞానం,బ్రాండ్ గుర్తింపును రక్షించడంలో ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ప్రాధాన్యతను వివరించడంతో పాటు ఆర్థిక సహాయం,సాంకేతిక అభివృద్ధి,సదుపాయాలకు సంబంధించిన వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.అనంతరం అన్నమయ్య జిల్లాలో సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలకు అవకాశాలు అనే అంశంపై జిల్లా పరిశ్రమల అధికారి కె.కృష్ణకిషోర్ మాట్లాడుతూ జిల్లాలోని పారిశ్రామిక సామర్థ్యం,వ్యవసాయ ఆధారిత పరిశ్రములు,ఆహార ప్రాసెసింగ్,హస్తకళలు,చిన్న తయారీ రంగాల్లో ఉన్న అవకాశాలు,జిల్లా స్థాయి ప్రోత్సాహకాలు మరియు పరిశ్రమల శాఖ ద్వారా అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై వివరించారు.ఈ వర్క్‌షాప్ భౌగోళిక సూచికలు,ట్రేడ్ మార్క్‌లు,కాపీరైట్‌లు మరియు పేటెంట్‌లతో సహ మేధో సంపత్తి హక్కుల యొక్క కీలకమైన అంశాలపైఅవగాహనకల్పించారు.ఈ కార్యక్రమంలో జే.యెన్.టి.యు కలికిరి,ఐ.పి.ఆర్ కోఆర్డినేటర్ డాక్టర్ కే.అరుణ,రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,కన్వీనర్ మరియు అడ్వైసర్ ఆర్ అండ్ డి.డాక్టర్ తులసీ రామ్ నాయుడు, అసోసియేట్ డీన్ ఆర్అండ్‌డి డాక్టర్ శివయ్య,అసిస్టెంట్ డైరెక్టర్ ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్ పి.ఎమ్ బాలాజీ, ఎమ్ఎస్ఎమ్ఈ ప్రతి నిధులు,వ్యాపార వేత్తలు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# కాలం చెల్లిన పాత భవనాలపై దృష్టి పెట్టండి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి శనివారం నగరంలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా సాయిబాబా థియేటర్ ముందు ఉన్న పాతబడిన భవనాన్ని మునిసిపల్ సిబ్బంది, రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. పాతబడిన భవనం స్థితిగతులు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే భవనంకు మరమ్మతులు చేపట్టాలని లేదనుకుంటే పూర్తిగా తొలగించాలని సిబ్బందికి తెలిపారు. అనంతరం బళ్లారి రోడ్ పరిధిలోని అంతర్గత రహదారులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ లోపం లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మునిసిపల్ సిబ్బంది సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# త్యాగానికి మరో పేరు రమాబాయి అంబేడ్కర్



**పీలేరు మేజర్‌న్యూస్ :** మౌన విప్లవానికి ,సహనానికి, త్యాగానికి, ప్రతి రూపమైన రమాబాయి 128వ జయంతి సందర్భంగా కాకులారం పల్లి పంచాయతీ కోళ్ల ఫారం నందు మహిళలతో కలిసి ప్రజాసంఘాల నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎ.పి.డి.వి.యం. సి.ల రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, ఎ.పి.జి. వై.ఎస్.ఎస్. ఉమ్మడి చిత్తూరు జిల్లాల అధ్యక్షులు కిల్లి విజయ్ కుమార్, యం.డి.పి.యస్. ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ వేలూరు పురుషోత్తం,లు మాట్లాడుతూమాత రమాబాయి త్యాగానికి ప్రతిరూపం,సహనానికి చిరునామా,బాబాసాహెబ్ అంబేద్కర్ గమ్యానికి వెన్నుముకగా నిలిచిన మహాసాధ్వి కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపడం కోసం తన కడుపుకోతను సైతం భరించి పేదరికం మరియు కష్టాలను చిరునవ్వుతో ఎదుర్కొన్న గొప్ప తల్లి ఆమె త్యాగం లేనిదే బాబాసాహెబ్ విజయం సంపూర్ణం కాదు రమాబాయి త్యాగ ఫలితమే నేడు ఎస్సీ, ఎస్టీ,బి.సి.అగ్రకుల మహిళల జీవితాల్లో వెలుగు నింపింది ఈ దేశంలో పీడితుల తలరాతలు ప్రార్థనలతో కాదు ఆమె త్యాగాలతో,పోరాటాలతోనే మారాయని రమాబాయి ఆశయాలను స్మరిస్తూ, మహిళా సాధికారతకు మరియు సామాజిక సమానత్వానికి మనవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు రమాబాయి కేవలం అంబేద్కర్ భార్య మాత్రమే కాదని ఆమె ఒక తల్లి,కార్మికు రాలు ,త్యాగమూర్తి, విప్లవానికి మూలశక్తిగా, త్యాగానికి శాశ్వత ప్రతీక అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లం వెంకటరమణ, సి.ఆర్.డి. యస్.ప్రధానకార్యదర్శికె.గట్టప్ప, మాలమ హానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, బాస్ నాయకులు గుండ్లూరు రవీంద్ర,ఎర్రబల్లి మల్లికార్జున, ప్రజాసేవాసంఘంనాయకులుమచ్చా రెడ్డయ్య, సద్దలరామచంద్ర,రాజేంద్రబాబు సాలమ్మ, వెంకటమ్మ,రాణెమ్మ,వనెమ్మ,నాగరాజ,ప్రకాష్, దేవరాజ్, రామకృష్ణ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చర్మకారుల స్థలాన్ని తిరిగి మాదిగలకే కేటాయించాలి

### దళిత ప్రజా సంఘాల జేఏసీడిమాండ్



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** గతంలో చర్మకారులకు కేటాయించిన స్థలాన్ని తిరిగి మాదిగలకే కేటాయించాలని దళిత ప్రజాసంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.నగరంలోని బాలాజీ కాలనీలో ఆక్రమణలకు గురైన చర్మ కార్మికుల స్థలాన్ని జేఏసీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎన్ రాజా,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎద్దులపల్లి ఓబులపతి,ఎంఎస్పి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేఎన్ రాజు, కే. మాతయ్య బాబు లు మాట్లాడుతూనగరంలోని చెమ్ముమియాపేట, బాలాజీ నగర్ పంచాయతీలోని సర్వే నంబర్ 2/206 నందు 24.500 ఎకరాల భూమిలోని 5 ఎకరాల 39 సెంట్లు చర్మకారుల పరిశ్రమలు (లిడ్ క్యాప్) మాదిగల కొరకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కేటాయించారన్నారు.ఆ భూమిలో పరిశ్రమల భవనం నిర్మించి ఇవ్వడం జరిగినది. మాదిగలైన చర్మకారులు ఇక్కడనుండి శుద్ధి చేసిన చర్మాలు వివిధ ప్రాంతాలకు తరలించే వారన్నారు. కాలానుగుణంగా భూబకాసురులైన కొంత మంది ధనవంతులు రాజకీయ పలుకుబడితో సధరు పరిశ్రమల భవనాన్ని పూర్తిగా నేల మట్టం చేసి మాదిగలను భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది.అప్పటి నుండి మాదిగ పోరాట సంఘాలు వివిధ ప్రజాసంఘాల పోరాటాలు చేస్తున్నాయి.కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న చర్మకార మాదిగలకు చర్మ శుద్ధి కర్మగారం కొరకు మాత్రమే వినియోగించి చర్మకారుల మాదిగ కుటుంబాలకు మాత్రమే ఇంటిపట్టాలు, పక్కా గృహాలు నిర్మించి నిరుపేద మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కడప జిల్లా కలెక్టర్, అధికారులు తక్షణమే స్పందించి నిరుపేద మాదిగ చర్మకార కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.లేని యెడల పోరాటం ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొట్టం సుబ్బా రావు,ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కె.వెంకట సుబ్బయ్య,పి.సునీల్,జిల్లా ఉపాధ్యక్షులు కనకరాజు, నరసయ్య, జగదీష్. నాగార్జున, నాగేంద్ర, సుబ్బయ్య,రాము, జంగయ్య,సువార్తమ్మ, జానకమ్మ, సుబ్బలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు

# అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురు నియామకాలు



బి. యోగాంద్రారెడ్డి | యం. గురు ప్రసాద్ రెడ్డి | బి. వీర ప్రతాప్ రెడ్డి

- అన్నమయ్య అధ్యక్షులుగా బి. యోగేంద్రరెడ్డి
- అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా యం.గురు ప్రసాద్ రెడ్డి
- దువ్వూరు మండల రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా వీర ప్రతాపరెడ్డి
- ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురిని నియమించినట్లు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురిని నియమించి వారికి నియామక పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా బరకం యోగాంద్రారెడ్డి, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా మజ్జిగ గురు ప్రసాద్ రెడ్డి లను నియమించినట్లు జగన్మోహన్ రెడ్డి తెలిపారు.వైయస్సార్ కడప జిల్లా దువ్వూరు మండలానికి చెందిన బాసిరెడ్డి వీర ప్రతాపరెడ్డిని మండల రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులుమాట్లాడుతూ వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘం తరపున హృదయపూర్వకశుభాకాంక్షలుతెలిపారు. తమ నాయకత్వంలోరాష్టంలోరెడ్డియువత,మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్పూర్తిగా ఆశిస్తున్నా మని తెలిపారు.రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మన సేవాప్రయాణంవిజయవంతంకావాలని హృదయపూర్వకంగాకోరుకుంటున్నానితెలిపారు. పదవులు పొందిన వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్‌రెడ్డి,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుపొన్నపురెడ్డి శకుంతలరెడ్డి, ఇతర రాష్ట్ర, జిల్లాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సినీ నిర్మాత నటుడు బండ్ల గణేష్ పాదయాత్రకు సంఘీభావం

### మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఉన్న అపారమైన అభిమానంతో సినీ నిర్మాత బండ్లగణేష్‌చేపట్టిన సంకల్ప పాదయాత్ర శనివారం రైల్వే కోడూరు నియోజకవర్గానికి చేరుకుంది. గతంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అవినీతి జరిగిందన్న ఆరోపణలతో వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో బండ్ల గణేష్‌తీవ్రంగా మనోవేదనకు గురై, పలు వేదికలపై చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ తన ఆవేదనను వ్యక్తం చేశారు.అదే సమయంలో చంద్ర్‌బాబు ఎలాంటి మచ్చ లేకుండా, మచ్చ లేకుండా బయటకు వస్తే తిరుమలవేంకటేశ్వరస్వామివారిసన్నిధికి కాలినడకనవెళ్లి మొక్కు చెల్లిస్తానని ఆయన దృఢ సంకల్పం చేశారు. న్యాయం గెలిచి చంద్రబాబు తిరిగి రావడంతో, తన మాటను నిలబెట్టుకుంటూ ప్రస్తుతం ఈ పవిత్ర పాదయాత్రను భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తున్నారు.ఈ నేపథ్యంలో రైల్వే కోడూరు నియోజకవర్గానికిపాదయాత్ర చేరుకున్న సందర్భం గా, తెలుగు దేశంపార్టీరాష్ట్రమైనారిటీసెల్ కార్యదర్శి సయ్యద్ మెహ తాజ్ బేగం పాదయాత్రలో పాల్గొని బండ్ల గణేష్‌కి సంఘీభావంతెలిపారు.ఈపాదయాత్ర నాయకుడిపై నమ్మకం, న్యాయవ్యవస్థపై విశ్వాసం, భగ వంతుడిపై భక్తికిప్రతీకగా నిలుస్తూ ప్రజా స్వామ్యంపైప్రజలకున్నవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది.

# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన భవన నిర్మాణ కార్మికులు



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటిసి ప్రధాన కార్యదర్శి కె నరసింహులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సోదరులారా మన పోరాటాలు ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సంక్షేమ నిధులు కార్మిక శాఖ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంత్రివర్గ మంత్రులు వెల్ఫేర్ బోర్డు చైర్మన్ ఇతర లేబర్ ఉన్నత అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించరు .భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తూ ప్రస్తుత సౌకర్యంగా పెళ్లి కానుక 40 వేలు, సహజ మరణం చెందిన కార్మికునికి ఆరు లక్షలు, కార్మికుడు అంత్యక్రియలకు రెండు లక్షలు చొప్పున అమలు చేయాలని నిర్ణయం చేయడం చేయడానికి ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటి యు సి హర్షం వ్యక్తం చేసింది. శనివారం క్రాస్ రోడ్డులోముఖ్యమంత్రి కి, కార్మిక శాఖ మంత్రికి , వెల్ఫేర్ బోర్డు చైర్మన్ రాష్ట్ర ప్రభుత్వ అధికారులకి కృతజ్ఞతలు తెలియజేశారు .అత్యంత కీలకమైన డిమాండ్ అయిన నిత్యం రాష్ట్రంలో ఏదో ఒక మూల ప్రమాదాల్లో భవన కార్మికులు అంగవైకల్యం లేక మరణ మరణించిన వారు వారి కార్మికులకు 10 లక్షలు ఇచ్చి బోర్డు ద్వారా ఆదుకోవాలని అనారోగ్యానికి గురైన కార్మికులకు హాస్పిటల్ ఖర్చులు కోసం సహాయం అందించేవిధంగా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటిసి డిమాండ్ చేశారు.నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులు ఈ వివిధ రాష్ట్రాల్లో అమలు అవుతున్న పరిస్థితుల్లో గమనించి అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అమలు చేయాలని 60 సంవత్సరాల దాటిన ప్రతి కార్మికుడికి పెన్షన్ సౌకర్యం కూడా కల్పించాలని కోరుతున్నఏఐటిసిప్రధానకార్యదర్శికె నరసింహులు , సత్యం ,రెడ్డి బాబు, రమణ, పెంచలయ్య ,సదా ,షాహిద్, రెడ్డప్ప, సాహితి, రెడ్డప్ప ,మల్లికార్జున , చిన్న శ్రీరాములు ,వెంకటరమణ పాల్గొన్నారు.

# పుష్పలా అలంకరణలో వైభవంగా దర్శనం ఇచ్చిన నరసింహ స్వామి అమ్మ వారు..!



**బద్వేల్ మేజర్ న్యూస్ :** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పరిధిలోని వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మాఘ మాసం ప్రారంభంతో మూడవ శనివారం సందర్భంగా వేకువ జామునేస్వామి వారికి ప్రత్యేక హోదాకార్యక్రమాలుఅభిషేక కార్యక్రమంనిర్వహించారు.స్వామి అభిషేకానంతరం నరసింహ స్వామికి అమ్మవారి ప్రత్యేక మూగ తెప్పించిన వదల పుష్ప అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు,వచ్చిన భక్తులు మాట్లాడుతు స్వామి వారిని దర్శించుకోవడం వలన మాకు ఉన్న అనారోగ్య సమస్యలు, చీడ, పీడ,నవగ్రహ దోషాలు ఏలినాటి శని దోషం తొలగిపోయి అనుకున్న పనులు సకాలంలో నెరవేరుతూఉన్నాయి తెలియజేశారు,తదుపరి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు స్వామివారి తాంబూలం అందిచి అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కుటుంబ సభ్యులుబిజెపి కడప పార్లమెంట్ సమన్వయకర్త బొమ్మన. సుబ్బారాయుడు, సత్య టౌన్ సిప్‌అధినేత.ఎస్.వి.సుబ్బారావ్,శేఖర్ రాయల్ స్వామి వారిని దర్శించుకున్నారు,వారికి ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



# రేపు సోమవారం రెవెన్యూ క్లినిక్ వాయిదా

### – తహసీల్దార్ సంజీవరెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** రేపుసోమవారం 9 వతేది తాహసిల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు (ప్రజా సమస్యలు పరిస్కార వేదిక )రెవెన్యూ క్లినిక్ జరగవలసిన కార్యక్రమం కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా వేయడం జరిగిందని తహసిల్దార్ సంజీవరెడ్డి శనివారం తెలిపారు. కావున రైతులు ఈ విషయాన్ని గమనించగలరని తెలియజేస్తున్నామన్నారు. తదుపరి తేదీని మరలా మీకు పత్రిక మూలంగా తెలియజేస్తామని అయన తెలిపారు

# మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించిన బ్రహ్మంగారి మఠం మఠాధిపతి బంధువులు



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డిని శనివారం అయన నివాసంలో జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠమునందు ఈనెల 26వ తేదీన జరగబోయే జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం 12వ మఠాధిపతులు( వేంకటాద్రి స్వామి) పట్టాభిషేక కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి ని కలిసి పట్టాభిషేక ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించిన మఠాధిపతి సోదరుడు దత్తాత్రేయ స్వామి బావమరిది పిపిఎన్ ప్రసాద్.



## ఎంఎస్ఎంఈ పరిశ్రమల ఉత్పత్తిదారులకి గొప్ప వరం

### చంద్రశేఖర్ జనరల్ మేనేజర్ డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్ తిరుపతి

రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : ఓబులవారిపల్లి మండలం స్థానిక ఏపిఎంబిసి కార్యాలయం ఆవరణంలో ఎంఎస్ఎంఈ పరిశ్రమల ఉత్పత్తిదారులకి గొప్ప వరమని చంద్రశేఖర్ జనరల్ మేనేజర్ డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్ తిరుపతి తెలియజేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో యువతకు అవేర్నెస్ ప్రోగ్రాంలో కండక్ట్ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న చిన్న మధ్య తరగతి పరిశ్రమ తయారీ కేంద్రాలు పెట్టుకున్న వారికి ఆర్థికంగా చేయూత నిస్తున్న ఎం ఎస్ ఎం ఈ (టెడ్ ఈ డి) సర్టిఫికెట్ ఇచితంగా అందిస్తున్నామని, దీని వలన వారు ఏర్పాటు చేసుకున్న ప్రాజెక్ట్ ని ప్రభుత్వం గుర్తించబడుతుందన్నారు. ఏపీ ఎంఎస్ఎంఈ ద్వారా నిర్దేశించిన బ్యాంకుల ద్వారా రాయితీతో రుణాలు మంజూరు చేయబడునని, కావున అందరూ సద్వినియోగం చేసుకోవాలని చంద్రశేఖర్ జనరల్ మేనేజర్ డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్ తిరుపతి జిల్లా , ఎం.ఎస్.ఎం.ఈ జె.ఈ.డి సిబ్బంది, తిరుపతి నగర పరిశ్రమల తయారీ లబ్దిదారులు పాల్గొన్నారు.

## పదిసూత్రాలు బంగారు భవిష్యత్తుకు సోపానాలు

### - అభయ - భవిత సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ స్వాతి చక్రపాణి స్పష్టం




కలికిరి,మేజర్ న్యూస్ : పీలేరు నియోజకవర్గం,కలికిరి పట్టణంలోని తపస్య పాఠశాల నందు శనివారం అభయ ఫౌండేషన్ వారి సౌజన్యంతో అభయ - భవిత పది సూత్రాలను పాఠశాల నందు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.పిల్లలందరికీ అర్థమయ్యే చిన్ననాటిక,ప్రాక్టికల్స్,మరియు ఒంటరిగా ఉన్నప్పుడు ఉండాల్సిన జాగ్రత్తలు,ఇబ్బందికి గురైనప్పుడు పాటించవలసిన ధైర్యసాహసాలు,ఉపయోగించవలసిన రక్షణ సామాగ్రి,గుడ్ టచ్,బ్యాడ్ టచ్,చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్లు,మొదలగు వాటి ద్వారా పిల్లలందరినీ అప్రమత్తత చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అభయ - భవిత సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ స్వాతి చక్రపాణి,తపస్య అకాడమీ ఫౌండర్ రామాంజనేయులు,క్యాంపస్ ఇంచార్జి మోడెం శివప్రసాద్,తపస్య స్కూల్ టీచర్స్,స్టాఫ్ 24 మంది మరియు 500 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.తపస్య స్కూల్లోని టీచర్ పద్మ మాట్లాడుతూ సురక్షితంగా ఉండటానికి ప్రవేశపెట్టిన ఈ పది సూత్రాలను తెలియజేయడం పిల్లలకి అవగాహన కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు.దీని ద్వారా పిల్లలు మరింత ధైర్యంగా ముందుకు వెళతారని,ఇంత చక్కటి కార్యక్రమాలను ప్రవేశపెట్టిన అభయ ఫౌండేషన్ హైదరాబాద్ వారికి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## బండ్ల గణేష్ పాదయాత్రలో దాసరి వీరేంద్ర ప్రముఖ పాత్ర..

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం మైసూరువారిపల్లి పంచా యతీలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయం ఆవరణంలో ఈరోజు బండ్ల గణేష్ పాదయాత్రలో భాగంగా బండ్ల గణేశ్ నీ శాలువాతో సత్కరించిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు జనసేన వీరేంద్ర వారి మిత్రులు జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొమ్మ మనోహర్, పల్లం సందీప్, పల్లపు సుబ్బరాయుడు ,పగడాల శీను మావిళ్ళ రాజ్ కుమార్, దాసరి జనార్ధన్, గార్లపాటి పెంచలయ్య, తుపాకుల లక్ష్మీనారాయణ, మావిళ్ళ సంతోష్ మొదలగువారు సన్మానించడం జరిగినది.



# ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

## - 21 దుంగలు స్వాధీనం



నందలూరు మేజర్ న్యూస్: కడప జిల్లాలోని అడవులలో ఎర్రచందనం అక్రమ రవాణాకి పాల్పడిన వ్యక్తులు పై పోలీసుల ఆకస్మిక దాడులు, 4 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు, సుమారు 699.7 కేజీల బరువున్న 21 ఎర్ర చదనం దుంగలు, 1 మోటార్ సైకిల్ స్వాధీనం, వివరాలోనికి వెళ్ళితే వైఎస్సార్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఆదేశాల మేరకు జిల్లాలో ఎర్రచందనం అక్రమ నరికివేత మరియు రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్న క్రమంలో, మన్నూరు ఖ/+ పోలీస్ స్టేషన్ మరియు నందలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 04 మంది ఎర్రచందనం స్మగ్లర్‌ను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు 699.7 టన్ను బరువు గల 21 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శషెల్కే నచికేత్ విశ్వనాథ్, తెలిపారు.

**నందలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్ట్ గురించి**

అలాగే పైన తెలిపిన పోలీస్ అధికారులు మరియు నందలూర్ సబ్-ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీసు వారి సిబ్బంది కలసి శనివారం అనగా 06.02.2026వ తేది వైఎస్సార్ జిల్లా నందలూరు మండలం, పాత ఆల్విన్ ఫాక్టరి వద్ద క్రింద తెలిపిన ముద్దాయిలు అడవి నందు ఎర్రచందనము చెట్లను నరికి, దుంగలుగా మార్చివాటిని అమ్ముటకు వస్తు ఉండుగా, నలుగురు ఎర్ర చందనం స్మగ్లర్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి దుంగలను మరియు ఒక మోటార్ సైకిల్ ను స్వాదీనంచేసుకున్నారు. ఈ ముఠా వెనుక ఉన్న ఇంకా కొంత మంది బడాస్మగ్లర్లు ఉన్నట్లు తెలిసి, వారిని అరెస్ట్ చేయుటకు స్పెషల్ టీం ఏర్పాటు చేయడమైనది.

**అరెస్ట్ కాబడిన ముద్దాయిల వివరాలు**

1) ఆవుల రవి కుమార్,(38 ), గా/శీ నారాయణ, వృత్తి: వ్యవసాయం, నందలూరు మండలం, చాపలవారిపల్లి గ్రామానికి చెందినవారు, నందలూరు మండలం, కొత్తచాపలవారిపల్లి గ్రామం. ఇతని పై 13 కేసులు ఉన్నవి, గతంలో ఇతని పై గా.ఐ. ాాషీ నమోదుచేశారు.

2) పోతాపి పెంచలయ్య (పుల్లయ్య), (43) గా/శీ ముసలయ్య, కోనాపురం అరుందతివాడ గ్రామ నివాసి, వీ.వీ. పురం పంచాయతీ, నందలూరు మండలం 3) చుక్కా మురళీ కృష్ణ,( 41 ) సంవత్సరాలు, గా/శీ వెంకటయ్య, ఐ. చీశీ. 2/17-డి, వెంకటరాజుపేట గ్రామం, నందలూరు మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా. 4) గుమ్మల రమేష్,(.25) గా/శీ పాపయ్య

చింతకాయలపల్లి గ్రామం, కొమ్మూరు,( పి. ఒ).కోనాపురం, నందలూరు మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా.

**స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు :-**

1) 21 ఎర్రచందనం దుంగలు వాటి బరువు 699.7 కె. జి లు 2) ఒక మోటార్ సైకిల్.

పై కేసు లో ముద్దయిలను అరెస్ట్ చేసి, పైన తెలిపిన విలువైన ఎర్ర చందనం దుంగలు, వాటిని అక్రమ రవాణా కు ఉపయోగిస్తున వాహనాలను స్వాధీనం చేసుకున్నశీదుకు రాజంపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎ.ఎస్.పి, మనోజ్ రామనాథ్ హెగ్డే, , మన్నూరు ఖ/+ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ప్రసాద్ బాబు, ఎర్ర చందన ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, మరియు మన్నూర్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్లు ఒ నందలూర్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు వై.ఎస్.ఆర్ కడప జిల్లా ాాఖీ సిబ్బందిని కడప జిల్లా జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రతేకంగా అభినందిచినారు: ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, మాట్లాడుతూ,ఎర్రచందనం నరికినా, దాచినా, కొనుగోలు చేసినా, రవాణా చేసినా లేదా సహకరించినా, సంబంధిత వారిపై కఠినమైన, నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే పునరావృత నేరస్తులపై ాణ యాక్ట్ అమలు చేస్తామని తెలిపారు.ప్రజలకు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసినట్లయితే, పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్.పి. షెల్కే నచికేత్ విశ్వనాథ్, స్పష్టం చేశారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లపై ఆర్డీవో సమీక్ష

### - ఉత్సవాలు సజావుగా జరిగేలా చూడండి ఆర్డీవో జాన్ ఎర్విన్..

### - సమీక్షా సమావేశంలో ఈవో నాయక్ చైర్మన్ రాజారెడ్డి.

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : మండలం లోని గంగన్న పల్లె పంచాయతీ పొలతల క్షేత్రం మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్యూలైన్లు మరుగుదొడ్లు త్రాగునీరు భక్తులకు భోజన వసతి పార్కింగ్ సదుపాయాలు సురక్షితమైన దర్శనం కోసం పోలీసులు నిఘా, పటిష్టమైన బందోబస్తు వాహనాలకు పార్కింగ్ సదుపాయాలు విద్యుత్ సదుపాయం ఎటువంటి అగ్ని ప్రమాదం జరగకుండా అగ్నిమాపక సిబ్బంది తదితర అంశాలపై సమావేశం ఈవో కృష్ణ నాయక్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కడప ఆర్డీవో జాన్ ఎర్విన్, విద్యుత్ ఎస్.ఈ. రమణ, దేవాదాయ శాఖ, అధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అందరు అధికారులు సమన్వయంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ పంచాయతీరాజ్ శాఖ ఆర్ అండ్ బి శాఖ రెవిన్యూ శాఖ ప్రొవిజన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఫారెస్ట్, ఏపీఎస్ ఆర్టీసీ అగ్నిమాపక విద్యుత్ వైద్యశాఖ, మొదలగు శాఖ అధికారులు ఈ సమావేశానికి హాజరు కావడం జరిగింది



## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

**పులివెందుల మేజర్ న్యూస్:**
రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతో సాధ్యమని టిడిపి కన్వీనర్ బొజ్జ మైసూరా రెడ్డి అన్నారు. అమరావతి లోని మంగళగిరిలో ని టిడిపి ప్రధాన కార్యాలయంలో శనివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేషన్ కలిశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెంది పారిశ్రామిక రంగంలో కూడా అభివృద్ధి చెంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం అనేక కంపెనీలు తెచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం మళ్లీ 2029 లో కూడా అధికారంలో వచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలన్నారు



# నేడు విద్యుత్‌కు అంతరాయం

తొండూరు మేజర్ న్యూస్:- నేడు 08.02.2026వ తేదీ, ఆదివారం ఉదయం 09.30 గంటల నుండి మధ్యాహ్నం 14:00గంటల వరకు 11కెవి తొండూరు టౌన్ ఫీడర్ శ్రీఱఅవ ంష్త్రుఱట్‌ఱఅస్త్ర ఊశీతీని కారణంగా 33/11ఖఎ తొండూరు ంబఎ ర్‌ఱశీఅ, పరిధిలోని తొండూరు గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది .దయచేసి ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా కోరుతున్నట్లు విద్యుత్ ఏ ఈ వి. బాల సంజీవులు ఒక ప్రకటనలో తెలిపారు.

## లక్ష్మీపాలెం ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం



**బద్వేల్ మేజర్ న్యూస్.**.బద్వేలు మండలంలోని లక్ష్మీ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నో బ్యాక్ డే కార్యక్రమం సందర్భంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి బద్వేలు ఎంఈఓ లు మల్లికా ప్రమీల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు అనంతరము విద్యార్థులు సాంప్రతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు పీవీ సుబ్బారావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ప్రోత్సాహం అందించడమే మా సంస్థ ధ్యేయం

### – వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ పరీక్ష సామాగ్రి పంపిణీ

### – ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు రాజోలు శ్రీధర్ రెడ్డి, పాపిజెన్ని రామకృష్ణారెడ్డి

దువ్వూరు, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని,విద్యార్థులకు ప్రోత్సాహం అందంచటమే తమ సంస్థ ధ్యేయమని వివేకానంద ఫౌండేషన్ సంస్థ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధర్ రెడ్డి, వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం దువ్వూరు మండల పరిధిలోనికస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి మరియు ఇంటర్ చదువుతున్న 103 మంది విద్యార్థినులకు పబ్లిక్ పరీక్షలు వ్రాయడానికి అవసరమైన అట్టలు, పెన్నులు, స్కేల్లు, పౌచ్ లు వంటి స్టేషనరీ సామాగ్రిని వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధర్రెడ్డి, వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం కలిగి, ఆత్మన్యూనత, వీడాలని బాలికలకు సూచించారు, పేదరికాన్ని జయించడానికి చదువే కీలకమన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవడానికి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్ మల్లేశ్వరి , కేజీబీవీ ఉపాధ్యాయురాలు , సంస్థ ప్రతినిధులు కె. మద్ది రెడ్డి, పి. శ్రీనివాసరెడ్డి , యం. రాజశేఖర్ రెడ్డి,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం నుండి రెడ్లకు సంక్షేమ పథకాలు, మద్దతు లేకపోతే రెడ్లంతా ఒకటై ప్రభుత్వ ఉద్యమ బాటను సాగిస్తాం

**పులివెందుల మేజర్ న్యూస్:** రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జాతీయ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రెడ్డి సమాజంపై కొనసాగుతున్న వ్యవస్థాత్మక వివక్షపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 55 నియోజకవర్గాల్లో ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే శక్తి ఉన్న రెడ్డి సమాజాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తూ, సంక్షేమ పథకాలు మరియు ప్రభుత్వ మద్దతు నుంచి దూరం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి గణనీయంగా పన్నులు చెల్లిస్తున్న రెడ్లకు, అదే పన్నుల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాల్లో కనీస న్యాయం కూడా జరగడం లేదన్నారు. ముఖ్యంగా సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో రెడ్లపై వివక్ష స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ఒక రెడ్డి బిడ్డ ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా, కేవలం “రెడ్డి” అనే కారణంతో సహాయం నిరాకరించడమే దీనికి నిదర్శనమన్నారు. ఇటీవల ఒక మంత్రి బహిరంగంగా “రెడ్లందరూ నాకు ఓటు వేయలేదు, అందుకే మీకు సంక్షేమ పథకాలు రానివ్వను”అని వ్యాఖ్యానించడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇటువంటి వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమైనవే కాకుండా, ప్రజల హక్కులపై బహిరంగ దాడిగా పేర్కొన్నారు.

అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న రెడ్లపై కూడా కక్ష సాధింపు కొనసాగుతోందన్నారు.



రెడ్లకు పోస్టింగులు ఇవ్వకపోవడం, అనవసర వేధింపులు, అధికార దుర్వినియోగం ద్వారా ఒత్తిడి చేయడం సాధారణంగా మారిందన్నారు. డీఎస్పీలు, కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖల వరకు రెడ్లకు అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రెడ్ల ఓట్లు కావాలి, రెడ్ల పన్నులు కావాలి -- కానీ రెడ్లకు మాత్రం సంక్షేమ పథకాలు ఇవ్వక పోవడం ఏ విధమైన పాలన అని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెడ్ల ఓట్లతో మీరు ముఖ్యమంత్రి అయ్యారా లేదా అని నిలదీశారు. మీ ప్రభుత్వంలో ఉన్న రెడ్ల మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఈ అన్యాయా లపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. అన్ని కుల కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించిన ప్రభుత్వం, రెడ్డి కార్పొరేషన్‌కు మాత్రం ఇప్పటికీ చైర్మన్‌ను నియమించకపోవడం రెడ్డి సమాజంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి స్పష్టమైన ఉదాహరణ అని తెలిపారు. నిరుపేద రెడ్డి రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, యువతకు భరోసా కల్పించాలంటే రెడ్డి కార్పొరేషన్‌ను తక్షణమే కార్యాచరణలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం ముందు స్పష్టమైన డిమాండ్లు ఉంచారు. రెడ్లపై జరుగుతున్న వివక్షను వెంటనే నిలిపివేయాలి. సీఎం రిలీఫ్ ఫండ్ సహా అన్ని సంక్షేమ పథకాల్లో రెడ్లకు న్యాయం చేయాలి. రెడ్డి కార్పొరేషన్‌కు తక్షణమే చైర్మన్‌ను నియమించాలి. నిరుపేద రెడ్డి రైతులు, విద్యార్థులు, యువతకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలి. ప్రభుత్వం నుంచి రెడ్లకు సంక్షేమ పథకాలు, మద్దతు లేకపోతే రెడ్లంతా ఒకటై ఉద్యమ బాటను చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన స్పష్టం చేశారు. రెడ్లపై జరుగుతున్న అన్యాయాలు, వివక్ష, కక్షితత్వానికి ఇకపై సహించేది లేదని, అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రెడ్ల ఓట్లు కావాలంటే రెడ్లకు న్యాయం చేయాల్సిందేనని, లేకపోతే ప్రభుత్వం ఎదుర్కొనే పరిణామాలకు తానే బాధ్యత వహించాల్సి ఉంటుందని తేల్చి చెప్పారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం





**సిద్ధవటం, మేజర్ న్యూస్;** శ్రీశైల దక్షిణ ముఖద్వారంగా పేరుగాంచిన జ్యోతి సిద్దేశ్వర ఆలయ ప్రాంగణంలో శుక్రవారం రాత్రి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున ఉత్సవమూర్తుల విగ్రహాలకు కళ్యాణ సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, జిలకర బెల్లం, మాంగళ్యధారణ, ముత్యాల తలంబ్రాలు, బ్రహ్మ ముళ్ళు వంటి పూజా కార్యక్రమంలో నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం లో అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైల దక్షిణముఖద్వారంగా పేరుగాంచిన జ్యోతి సిద్దేశ్వర ఆలయ అభివృద్ధి కొరకై త్వరలో పనులు మొదలు పెడతామని, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల దేవస్థాన ఆలయ సూపర్డెంట్ నాగేశ్వరరావు, బిజెపి నేతలు పాల్గొన్నారు.

# కడప జిల్లా టిడిపి నూతన అధ్యక్షులుకి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ నాగూర్ వీరభద్రుడు

**సిద్ధవటం, మేజర్ న్యూస్;** అఖండ జన సమూహం మధ్య కడప జిల్లాలోని అందరూ నాయకులు ఎమ్మెల్యేలు ఇన్చార్జిలు, జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత గారి సమక్షంలో తన పాలకమండలితో కలిసి ప్రమాణస్వీకారం నిర్వహించిన భూపేష్ కి కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు గారు. ఈ సందర్భంగా వారు భూపేష్ గారికి వారి పాలక మండల సభ్యులకు పార్టీ ని, కార్యకర్తలను ముందుండి నడిపించే విధంగా, జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేయగల శక్తి ఇవ్వాలని వారు కోరుకున్నారు.



# నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో గాలివీడు విద్యార్థిని ఘనత

## – రాష్ట్ర స్థాయిలో బి. నిహారికకు రెండో ర్యాంక్..

**గాలివీడు ,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా గాలివీడు మండల విద్యా చరిత్రలో మరో మైలురాయి నమోదైంది. జాతీయ స్థాయి పోటీల్లో మండల విద్యార్థిని తన ప్రతిభతో మెరిసింది. గత నెల జనవరి 21న ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ టెస్ట్ లో గాలివీడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన విద్యార్థిని బి. నిహారిక రాష్ట్ర స్థాయిలో రెండో (2) ర్యాంక్ సాధించి సంచలనం సృష్టించింది. హైదరాబాద్‌లోని సంస్థ కార్యాలయంలో పరీక్షా సంచాలకులు డాక్టర్ అనిల్ కుమార్ దివేది తాజాగా ఈ ఫలితాలను వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ, జాతీయ స్థాయి పోటీ పరీక్షలో ఇంతటి ఉత్తమ ర్యాంక్ సాధించడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

### 22న హైదరాబాద్‌లో పురస్కార ప్రదానం

రాష్ట్ర స్థాయి విజేతగా నిలిచిన బి. నిహారికకు ఈ నెల 22వ తేదీన హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభ (మినీ హాల్) లో ఘనంగా పురస్కార ప్రదానం జరగనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథుల



చేతుల మీదుగా నిహారిక నగదు బహుమతి, జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రాన్ని అందుకోనుందని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ పుష్ప మాట్లాడుతూ.. నిహారిక సాధించిన ఈ విజయం మా పాఠశాలకు, బోధనా సిబ్బందికి ఎంతో గర్వకారణం. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయి. భవిష్యత్తులో నిహారిక మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం అని ఆకాంక్షించారు. నిహారిక సాధించిన ఈ విజయంతో గాలివీడు మండలంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

# విశ్వం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల అద్వితీయ ప్రతిభ

## – డీఆర్‌డీఓలో శిక్షణకు ఎంపిక

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాల (ఆటోనమస్)లోని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన డీఆర్‌డీఓ – ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడిఏ), బెంగళూరులో స్టూడెంట్ ట్రైనింగుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఎం.ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ టిఎస్ గౌస్ బాషా,విభాగాధిపతులు డాక్టర్ బి.సురేష్ బాబు మరియు డాక్టర్ వసంత సెల్వకుమార్ మరియు అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులు బాలు సీఎస్ఈ,వెంపల్లి సబీహా సీఎస్ఈ,సోమగుట్ట హిమబిందు (ఈసీఈ)లు భారత ప్రభుత్వానికి చెందిన ప్రముఖ పరిశోధనా సంస్థ అయిన డీఆర్‌డీఓలో శిక్షణకు ఎంపిక కావడం వారి అకాడమిక్




ప్రతిభ, సాంకేతిక నైపుణ్యం, పరిశోధనా దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ డాక్టర్ అంజన్ కుమార్ పేర్కొన్నారు. ఈ విజయం కళాశాల విద్యార్థుల్లో పరిశోధన,ఆవిష్కరణల పట్ల ఆసక్తిని మరింత పెంచుతుందని, భవిష్యత్తులో ఉన్నత అవకాశాలకు దోహదపడుతుందని కళాశాల అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




# చైతన్య సంస్థలో ఘనంగా మాతా రమాభాయ్ జయంతి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల నందు చిన్నారులు,ఉపాధ్యాయులు,చైతన్య స్వచ్ఛంద స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి,అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.సుబ్రహ్మణ్యం బాబులు మాతారమాభాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాతా రమాబాయి ఔన్నత్యం గురించి ఉపన్యాసాలు,పాటలతో ముత్తు ఆంగ్లమాధ్యమ విద్యార్థులు అలరించడమే కాకుండా ఆమె అడుగుజాడల్లో నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్ బాబు మాట్లాడుతూ నేటితరానికి ప్రతితల్లి ప్రతిబిడ్డకు ఆనాటి రమాభాయి త్యాగం ఎంతోమందికి స్ఫూర్తి దాయకమన్నారు.కావున ప్రతి తల్లి ఆమెను స్ఫూర్తిగా తీసుకుని ఆమె అడుగు జాడల్లో నడవాలని కోరారు. సంస్థ జనరల్ సెక్రెటరీ కవిత రాణి మాట్లాడుతూ ఆమె 1935 మే 27 చివరి పలుకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కరుతో మాట్లాడుతూ ఈ దేశంలో ప్రతి బిడ్డను మీ కొడుకుగా భావించి,మీ తెలివి తేటలతో జ్ఞానంతో భారతీయ సమాజాన్ని ఆకట్టుకోండని, ఎవరు విద్యను కోల్పోకూడదు,జ్ఞానం యొక్క దీపం వెలిగించాలని,రాబోయే తరానికి విద్య సంస్కృతిని అందించండని సామాన్య ప్రజలు కూడా అధికారాన్ని కలిగి ఉండేలా దేశ రాజ్యాంగాన్ని ఈ విధంగా రూపొందించండని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్,పిల్లలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ క్రికెట్‌కు ఎంపికైన క్రిడాకారులకు క్రికెట్ కిట్, నగదు ప్రోత్సాహకం



సుండుపల్లె మేజర్ న్యూస్ :అన్నమయ్య జిల్లా లో జరిగిన క్రికెట్ పోటీల్లో విజేతగా నిలచి రాష్ట్రస్థాయి పోటీలకు వెళుతున్న క్రికెట్ సభ్యులకు ఎస్టియూ స్టేట్ కౌన్సిలర్ రవీంద్రా రెడ్డి 12000 రూపాయల విలువ చేసే క్రికెట్ కిట్ అందజేయడం జరిగింది అలాగే ఎస్టియూ సభ్యులు నగదు ప్రోత్సహకంగా 10,000 రూపాయలు అందకేయడం జరిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎం.ఈ. ఓ1,2 వెంకటేశ్ నాయక్, రవీంద్రా నాయక్ మాట్లాడుతూ క్రీడాకారులకు క్రికెట్ కిట్,నగదు ఇచ్చి ప్రోత్సాహించడం చాలా సంతోషి0చ దగ్గ విషయం అని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టియూ స్టేట్ కౌన్సిలర్ రవీంద్రా రెడ్డి మాట్లాడుతూ ఉపాద్యాయుల సేవాలతో పాటు సామాజిక సేవలో కూడా ఎస్టియూ సంఘం ఎప్పుడూ ముందుశీటుందన తెలిపారు.ఎస్టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరిఫుల్లా మాట్లాడుతూ మారుమూల మండల మైన సుండుపల్లి లో మంచి క్రిడాకారులు ఉన్నారని విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో విజయ సాధించి సుండుపల్లి పేరును రాష్ట్ర స్థాయిలో మారు మ్రోగేలా ఆడాలని తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్రా రెడ్డి క్రిడాకారులు దుష్యాలువ, పూలమలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షుడు భీంలా నాయక్ జిల్లా నాయకులు గణపతి,ఇస్మాయిల్, జిల్లా సిపిఎస్ కన్వీనర్ అంజద్ బాషా,మహిళ కన్వీనర్ నాగారత్న ,మునేశ్వరి, నాయకు కృష్ణా నాయక్ ,హరి కుమార్ క్రిడాకారులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టిప్పర్ – వ్యక్తికి తీవ్ర గాయాలు

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు రాయల్ ఫంక్షన్ హాల్ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొంది ఈ సంఘటనలో రవిశంకర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి రాయల్ ఫంక్షన్ హాల్లో పనిచేస్తున్న రవిశంకర్ పనులు నిమిత్తమై పట్టణంలోకి వస్తుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొంది రవిశంకర్ కు తీవ్ర గాయాలయ్యాయి చికిత్స కోసం 108 వాహనంలో కడప రోడ్డులో ఉన్న సర్వజన ఆస్పత్రికి తరలించారు.



అక్కడ వైద్యులు ప్రధమ చికిత్సల అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు రెఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ట్రాఫిక్ సిఐ హాజీవలి తెలిపారు.

# అంగన్వాడి కార్యకర్తలకు ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాంపై అవగాహన

## – 6 సంవత్సరాల లోపు చిన్నారులకు 15వ తేదీ లోపల ఆధార్ కార్డు ఎండోమెంట్ తప్పనిసరి..

## – రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్..

**బద్వేల్ మేజర్ న్యూస్..** అంగన్వాడి కార్యకర్తలకు ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం అవగాహన కార్యక్రమంలో 0 సంవత్సరాలనుచి6 సంవత్స రాల లోపు చిన్నారులకు 15వ తేదీ లోపల ఆధార్ కార్డు ఎండోమెంట్ తప్పనిసరి చేయాలనిరెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ తెలిపారు. స్థానిక బి.వి.ఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియం నందు రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ.చంద్రమోహన్ అధ్యక్షతన, స్థానిక ఎస్బీవీఆర్ డిగ్రీ కాలేజ్,బద్వేల్ నందు భారతదేశ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు కాబడిన నీతిఅయోగ్ యొక్క ప్రామాణికాలలో ఒకటైన ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం

కు మన కడప జిల్లా ఎంపిక కావడం జరిగింది. ఇందు విషయమై గౌరవ జిల్లా కలెక్టర్, కడప వారి ఆదేశాల మేరకు,ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంలో భాగంగా లి0 నుండి 6లి సంవత్సరముల లోపు పిల్లలందరికీ ఈ నెల 15వ తేదీ లోపు ఆధార్ కార్డు ఎన్రోల్మెంట్ చేయవలసిన అవసరం ఉంది. కావున ఈ కార్యక్రమంలో భాగంగా బద్వేల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి అందరూ అంగన్వాడీవర్కర్స్ కి



ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేసి వారి వద్ద నమోదు కాపాడిన పిల్లలందరికీ బర్త్ సర్టిఫికెట్లు జారీ చేయుటకు కావలసిన బాధ్యతలు తీసుకోవాల్సిందిగా తెలుపుతూ ఇందుకు గాను వారికి తోడ్పాటు అందించే విధంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ మరియు మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ వారిని కూడా సమన్వయపరచుకుంటూ వారికి అవసరమైనటువంటి సలహాలు సూచనలతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయవలసిందిగా అందరికీ రెవెన్యూ డివిజనల్అధికారి తగు సూచనలు జారీ చేయడం జరిగింది. అంతేగాక కొందరు ఆధార్ నమోదు కేంద్రం వారు ఈ కార్యక్రమానికి హాజరై అంగన్వాడి వర్కర్లకి ఉన్నటువంటి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఉదయభారతి , బద్వేల్ గోపవరం మరియు పోరుమామిళ్ల మండలాల తాసిల్దారులైనటువంటి ఉదయ భాస్కర్ , త్రిభువన్ రెడ్డి మరియు చంద్రశేఖర్ రెడ్డి , బద్వేల్,పోరుమామిళ్ల సిడిపివోలు అయినటువంటి శ్రీదేవి , జమీలాబి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబకపల్లి శ్రీ అవధూత ఆవుల స్వామి నేడే

## – ఆరాధన ఉత్సవాలు

**లింగాల మేజర్న్యూస్:–** లింగాల మండల పరిధిలోని అంబకవల్లి గ్రామంలో వెలసిన అవధూత ఆవుల స్వామి ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షులు అన్నారు. అంబకపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం శివరాత్రికి ముందు వచ్చే ఆదివారం ఇక్కడ ఘనంగా ఒక పెద్ద పండగ వాతావరణంలా నిర్వహిస్తుంటారు. ఆలయ ధర్మకర్త అంకిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు.

**అలాగే శ్రీ అవధూత ఆవుల స్వామి భక్తులకు విజ్ఞప్తి**

శ్రీ అవధూత ఆవుల స్వామి ఆలయం అభివృద్ధి కొరకు ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు కలిసి 2026 సంవత్సరం జనవరి నెలలు ఆలయ కమిటీ తరఫున ఆవుల స్వామి గుడిలోకీ టెంకాయలు వేలం వేయడం జరిగినది. అందువలన ఆవల స్వామి భక్తాదులు ప్రతి ఒక్కరూ ఆవల స్వామి గుడి వద్ద టెంకాయ కొని మీ వంతు సహకారం స్వామివారికి చేరేలా చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేలం డబ్బులు ఆవల స్వామి గుడి అభివృద్ధి కొరకే అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ఉదయం నుంచి సాయంత్రం వరకు



పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. ఆవుల స్వామి అంటేనే తెలియని వారు ఎవరు ఉండరు. ఇక్కడ ప్రత్యేకత ఏమిటంటే ఎటువంటి పాము కరిచిన ఆవల స్వామిని కొలుచుకుంటూ వారి సేవ చేసుకుంటూ గుడి వద్ద భక్తిశ్రద్ధలతో కొలుచుకుంటూ ఇక్కడ ఎటువంటి మందులు ఇవ్వరు.కంటిలో కలికం వేస్తారు. గంగమ్మ తల్లి,వేప ప్రసాదం, పచ్చి కొబ్బెర, ఇస్తారు, ఎక్కడ పాము కరిసిందో అక్కడ ఆముదం దిద్దుతారు. అంతే ఎటువంటి పాము కరిచిన నెల రోజుల్లో నే ఎటువంటి విషయమైనా కరిగిపోవాల్సిందే అదే ఈ అవధూత ఆవుల స్వామి ప్రత్యేకత, అలాగే గ్రహ సంబంధాలు పీడపిశాచులు వంటివి కూడా ఇక్కడ నయమవుతాయి. ఈ ఆరాధన మహోత్సవానికి దాదాపు చుట్టుపక్కల జిల్లాల నుండి మరియు కర్ణాటక నుండి లక్షలాది భక్తులు వచ్చి స్వామివారి ఆరాధన మహోత్సవంలో పాల్గొంటారు.

అలాగే రాత్రి 9 గంటలకు

ఈ ఆరాధన ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా ఉదయం 10 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి జీవసమాధి వద్ద ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, యువత, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

గ్రామస్తుల సహకారంతో ఈ కార్యక్రమం సజావుగా సాగింది. స్వామివారి కృపతో గ్రామానికి శాంతి, సుభిక్షత, ఆరోగ్యం కలగాలని భక్తులు ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్త సంఘాల ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు. లిలింగాల ఎస్ఐ డి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నేడు ఎక్కడైనా గాని సాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు , గ్రామస్తులు ప్రతి ఒక్కరు సహకరించి ఆవుల స్వామి ఆరాధన మహోత్సవం విజయవంతం గా కొనసాగాలని ఆయన కోరారు.

## రైల్వే కోడూరులో జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలోని టోల్ గేటు వద్ద నియోజకవర్గంలోని జర్నలిస్టులదరకి, పోలీసులకు విద్యార్థునులకు అమర్ రాజా హాస్పిటల్ సౌజన్యంతో హెల్మెట్లు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ఆయన అన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రయాణం చేయడం మీరు మీ కుటుంబం క్షేమంగా చేరుకుంటారని అన్నారు.విది వలన ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగితే హెల్మెట్ ధరించడం వలన స్వల్ప గాయాలతో బయటపడి ప్రాణాలు కాపాడుకుంటారని తెలిపారు. వాహనాలపై ప్రెస్ ఆర్మీ పోలీస్ అని నకిలీ వ్యక్తులు వాహనాలు నడుపుతున్నారు .వీటిపై వెంటనే చర్యలు తీసుకుంటాం అని అన్నారు. త్వరలోనే అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు క్యూఆర్ కోడ్ తో కలిగిన ప్రెస్ స్టిక్కర్లు కూడా అందజేస్తాం అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి,ఆకేపాటి సుకుమార్ రెడ్డి, మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం తో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## మునిసిపల్అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీలతో సమీక్షా సమావేశం..!

### బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..



బద్వేల్ స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం నందు ఆదివారం మున్సిపల్ కమీషనర్ వి.వి. నరసింహ రెడ్డి అధ్యక్షతన వార్డ్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తి పన్ను, నీటి పన్ను మరియు పాత బాకీల (ూతీతీమ్ఘతీం) వసూళ్లను వేగవంతం చేయాలని ఇంటింటికీ వెళ్లి డిమాండ్ నోటీసులు జారీ చేయాలని కమీషనర్ ఆదేశించారు.ప్రజా ఫిర్యాదుల తక్షణ పరిష్కారం, రికార్డుల నిర్వహణ మరియు వార్డు సిబ్బంది మధ్య సమన్వయంపై కీలక మార్గదర్శకాలు ఇచ్చారు. నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, తదుపరి సమావేశం నాటికి పురోగతి చూపాలని స్పష్టం చేశారు.అందరూ పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రొద్దుటూరులో ఏపీ ఫుడ్ కమిషనర్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి విస్తృత తనిఖీలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణంలో ఏపీ ఫుడ్ కమిషనర్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి శనివారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న ఆహార భద్రత, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్న దానిపై ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, రేషన్ డిస్ట్రిబ్యూషన్ పాయింట్లు, ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం, అలాగే బీసీ వెల్ఫేర్ హాస్టళ్లను కమిషనర్ తనిఖీ చేశారు. ముఖ్యంగా మున్సిపల్ అనిబిసెంట్ హైస్కూల్, ఎద్దుల వెంకట సుబ్బమ్మ హైస్కూల్‌లను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, మెనూ అమలు, వంటశాల పరిశుభ్రత, ముడిసరుకుల నిల్వలు, తాగునీటి సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనంపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అలాగే బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, వసతి సౌకర్యాలు, స్టాక్ రిజిస్టర్లు, హాజరు వివరాలను తనిఖీ చేశారు. భోజనం నాణ్యతపై ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై



ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ఇదే సందర్భంలో ప్రొద్దుటూరు పట్టణంలోని రేషన్ డిస్ట్రిబ్యూషన్ పాయింట్లను కూడా కమిషనర్ పరిశీలించారు. లబ్ధిదారులకు సరుకులు సక్రమంగా అందుతున్నాయా, బియ్యం, గోధుమలు, పంచదార తదితర నిత్యావసరాల పంపిణీ పారదర్శకంగా జరుగుతున్నదా అన్న విషయాలను తనిఖీ చేశారు. ఈ-పాస్ యంత్రాల వినియోగం, స్టాక్ లెక్కలు, లబ్ధిదారుల రికార్డుల నిర్వహణపై అధికారులతో చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, గర్భిణీ మహిళలు, బాలింతలకు ఇచ్చే ఆహార పదార్థాల పంపిణీ విధానాన్ని కూడా ఆయన పరిశీలించారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగయ్య, ఎంఈఓ లతో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు నాణ్యంగా, సమర్థవంతంగా చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఏపీ ఫుడ్ కమిషనర్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి తెలిపారు.

## వెంకటయ్య నగర్ చెందిన వాసిసుబేదార్ కొక్కు రాజేష్‌కి అరుదైన గౌరవం.!

బద్వేల్ మేజర్ న్యూస్ : కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ లోని వెంకటయ్య నగర్ కు చెందినదేశ రక్షణలో భాగంగా విధులు నిర్వహిస్తున్న మన బద్వేల్ వెంకటయ్య నగర్ కు చెందిన కోక్కు రాజేష్ కి ఇండియన్ ఆర్మీ గౌరవపేదమైన మెడలను అందజేశారు సియాచిన్ గ్లేసియర్ లో తన ప్రాణాలకి తెగించి తన తోట జవాన్ ను రక్షించడంతో సుబేదార్ కొక్కు రాజేష్ కి ఇండియన్ ఆర్మీ చాల గౌరవ ప్రద మైన గ్యాలంట్రీ అవార్డు ఇవ్వడం జరిగింది.



# సీఎం గారు మాకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించండి

### బేడా బుడగ జంగం నాయకులు పస్తం అంజి



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** బేడా బుడగ జంగం కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజి కోరారు. నగరంలోని కాగితాల పెంట లో ఉన్న బేడా బుడగజంగం జిల్లా కార్యాలయం నందు శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు బేడా బుడగ జంగం ప్రజలను మోసం చేయకండి అని విన్నవించారు.మొన్న కర్నూల్ జిల్లా కలగట్లలో మీభూమి మీ హక్కు కార్యక్రమంలో సీఎం నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ బుడగ జంగం కులానికి ఎస్సి రిజర్వేషన్ కాకుండా ప్రభుత్వ పథకాలు ఇస్తాను అన్ని చెప్పడం బాధాకరం. అన్ని రిజర్వేషన్ లేకుండా మీ పథకాలు మాకు ఎందుకు. మా బుడగ జంగం కులానికి ఎస్సి రిజర్వేషన్ కావాలన్నారు.ఇప్పటికీ మీ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నిన్నటి వరకు మాకు చెబుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బేడా బుడగ జంగం కులమువారికీ ఎస్సి సర్టిపికెట్స్ లేవని ఈ విషయాన్ని తమరు 2018న ముఖ్యమంత్రిగా ఉన్నపుడు తమరి ఇంటి దగ్గర నే ఉండవల్లిలో బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మహాసభ జరిగిదని తమరు సభలో మాట ఇస్తూ మాకోసం జేసీ శర్మ కమిషన్ వేయడం జరిగిదని గుర్తు చేశారు. కమిషన్ రాష్ట్ర మంతట తిరిగి మాకు ఎస్సి సర్టిపికెట్స్ ఇవ్వొచ్చు అని మీ ప్రభుత్వానికి రిపోర్ట్ వారు ఇచ్చారు .తమరు క్యాబినెట్‌లో మా కులమును ఎస్సి లుగా తీర్మానించి కేంద్రానికి పంపారు.తదుపరి వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి మా విషయాన్ని మేము తెలుపగ తిరిగి మా కోసం జేసీశర్మ కమిషన్ వేయడం కమిషన్ వారు ప్రభుత్వానికి వీరు వున్నారని నివేదిక ఇవ్వడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న మీరు ఎస్ వర్గీకరణ లో ఏ కేటగిరి లో చేరుస్తూ క్యాబినెట్లో తీర్మానించి కేంద్రానికి పంపించారు. ఇప్పటికీ రెండు సంవత్సరాలె పోతున్న మా సమస్య అలాగే పెండింగ్లో ఉంది. ఇప్పటికైనా మా సామాజిక వర్గానికి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమములో అద్వకేట్ రమేష్ బాబు,కే. లక్ష్మయ్య,సి. పెద్దన్న,ఎం కళ్యాణ్,సి ఓబులేసు, ఎం శ్రీను పాల్గొన్నారు

# బండ్ల గణేష్ పాదయాత్రలో చిట్వేలి టిడిపి నాయకులు



**చిట్వేలి, మేజర్ న్యూస్;** కూటమి ప్రభుత్వం పాలన రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మద్దతుగా వెంకన్న స్వామికి మొక్కుకున్న మొక్కులు తీర్చేందుకు హైదరాబాదు, నుండి బయలుదేరిన సినీ నిర్మాత ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, భక్తుడు బండ్ల గణేష్, పాదయాత్రగా వస్తున్న సందర్భంగా రైల్వే కోడూరు సమీపాన చిట్వేలి మండల టిడిపి అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, ఆధ్వర్యంలో నాయకులందరూ ఆయనకు సాగర స్వాగతం పలికారు. బండ్ల గణేష్, తో పాటు సంఘీభావం వ్యక్తం చేశారు. ఆనందంగా ఆయనకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మహాసంకల్ప తిరుమల పాదయాత్రలో భాగంగా రెడ్డి పల్లె వద్ద మాచినేని విశ్వేశ్వర నాయుడు మాజీ అధ్యక్షులు వేమన సతీష్ ఆధ్వర్యంలో ఆయనకు సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి మండల టిడిపి నాయకులు బుంగటావుల రాజశేఖర్, కట్ట గిరిబాబు, కాటూరి నరసింహులు, తేనేపల్లి చిన్న, బాలు రెడ్డయ్య నాయుడు, దుగ్గిన వెంకటయ్య, టిడిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ రంగనాథ్ స్వామి రథోత్సవం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ సతీమణి



**పులివెందుల మేజర్ న్యూస్ .** పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు అర్చకులు కన్నుల పండుగ నిర్వహించారు. శనివారం రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి నిర్వహించారు. సందర్భంగా ఆలయ అధికారులు వేద పండితులు ఆమెకు సాంప్రదాయ బృందంగా ఘన స్వాగతం పలికారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి రంగనాథ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆమె దేవుని ప్రార్థించారు. రంగనాథ స్వామి రథోత్సవం సందర్భంగా వ్రతం వద్ద అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ముందుకు లాగారు పూలంగళ్ళ నుంచి పాత గంగిరెడ్డి హాస్పిటల్ బంగారు అంగళ్ళ వీధి మీదుగా రథోత్సవ కార్యక్రమాన్ని డప్పు వాయిద్యాలు మంగళ వాయిద్యాలు బ్యాండ్ మేళాల మధ్య రంగనాథ స్వామి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు



